
Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఈనాడు
కుమురం భీం
గురువారం 17 ఆగస్టు 2017 16 పేజీలు

ఇప్పట్లో అయ్యేట్టు లేదు..!



నత్తనడకన శాసనసభ్యుల కార్యాలయ భవన నిర్మాణాలు

విజయదశమిలోపు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే

ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలనను అందించాలనే సంకల్పంతో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. జిల్లాలోని డివిజన్ కేంద్రాలు, దూరంగా ఉన్న గ్రామీణులకు మండల కేంద్రాలను ఏర్పాటు చేయడంలో సఫలీకృతమైంది. నియోజకవర్గ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే శాసన సభ్యులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రధాన లక్ష్యం. ఈ మేరకు నియోజకవర్గ కేంద్రాల్లోని ఎమ్మెల్యేలకు నివాస గృహాలతో పాటు, కార్యాలయాల నిర్మాణాల కోసం గతేడాది నిధులు కేటాయించింది. విజయదశమి లోపు వీటి నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించింది. రెవెన్యూ అధికారుల స్థలం కేటాయింపు... ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం.. తదితర కారణాలతో ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు ఈ భవనాలు కాక, మరింత జాప్యం అయ్యే అవకాశం ఉంది.

కుమురంభీం జిల్లాలోని సిర్పూరు, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేల నివాస, కార్యాలయాలకు ఒక్కింటికి **(మిగతా 7లో)**

ఈ చిత్రం కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్‌ఆర్‌ఓ కాలనీలోని ప్రధాన రహదారి సమీపంలో ఎమ్మెల్యే కార్యాలయం, నివాస గృహం భవనం. జూన్ 16వ తేదీన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆయన సతీమణి కోనేరు రమాదేవి శంకుస్థాపన చేశారు. స్థల సేకరణ, సాంకేతికపరమైన సమస్య కారణంగా పనులు ప్రారంభంలో జాప్యం కాగా, ప్రస్తుతం పిల్లర్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 30 (దసరా పండగ) లోపు ఈ భవనం నిర్మాణం పూర్తి అయ్యే అవకాశాలు లేవు. మరో నాలుగు నెలల పడుతుందని ఇంజినీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు.



అందరి సమస్యలు వింటూ.. పరిష్కరిస్తూ..



పాలనాధికారి చంపాలాల్, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాగజనగర్ బుధవారం పట్టణంలో పర్యటించారు. పలు పాఠశాలలను సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీలో శస్త్ర చికిత్స గదిని ప్రారంభించారు. గర్భిణులు, బాలింతల కోసం పౌష్టికాహార కిట్లను అందజేయనున్నామని తెలిపారు.

వివరాలు లోపలి పేజీల్లో...

కలల పథకం.. నిధులు పరిమితం





దహెగాం, ఆసిఫాబాద్ న్యూస్‌టుడే

స్వశక్తి మహిళా సంఘాలకు అందని చేయూత

రెండేళ్లుగా అందని ఉపకార వేతనాలు

విద్యార్థులు, పింఛను లబ్ధిదారులకు తప్పని ఎదురుచూపులు

స్వశక్తి సంఘాల్లోని మహిళల పిల్లల చదువులకు ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలు రెండేళ్లుగా అందడం లేదు. దీంతో పేద, మధ్య తరగతి వారు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏటా విద్యా సంవత్సరం పూర్తికాగానే దరఖాస్తు చేసుకుంటే వచ్చే ఉపకార వేతనాలు మరుసటి ఏడాది చదువు ముగిసినా అందని పరిస్థితి నెలకొంది. తమ పిల్లలకు కొద్దో గొప్పో ఆర్థిక ఊరట లభిస్తుందని ఆశిస్తున్న మహిళలకు అవి అందని ద్రాక్షగానే మారాయి. బీమాకు సంబంధించి పునరుద్ధరణ లేక అభయ హస్తం పింఛన్లు రాక వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు.

2014–15 సంవత్సరానికి సంబంధించిన నిధులు రెండున్నరేళ్ల తరువాత మంజూరయ్యాయి. 2015-16కు సంబంధించిన డాటా ఎంట్రీ ప్రక్రియ కొనసాగుతుంది. 2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించిన మార్గదర్శకాలు ఇప్పటికీ విడుదల కాలేదు. ప్రస్తుతం 2017-18 విద్యా సంవత్సరం ప్రారంభమైనా గత రెండు విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఉపకార వేతనాల మంజూరు ప్రశ్నార్థకంగా మారింది. ఇది ఇలా ఉండగా భీమాకు సంబంధించి ప్రభుత్వం పునరుద్ధరణ చేయకపోవడంతో 2016-17 విద్యా సంవత్సరం నుంచి ఉపకార వేతనాలు రాలేదు. గతేడాది నవంబర్ వరకు అభయాస్తం పింఛను అందించిన ప్రభుత్వం ఇప్పటి వరకు అభయ హస్తం పింఛను అందించకపోవడంతో వృద్ధులు ఇబ్బందులు **(మిగతా 7లో)**

సమయానికి డబ్బులు అందడం లేదు

- పాకాల చిన్నక్క, అభయ హస్తం పింఛనుదారు, గెర్రె



పింఛను డబ్బులు సమయానికి అందక రేషన్ సరకులు కొనుక్కోలేక పోతున్నా. మా ఊర్లో నా వయస్సు ఉన్న చాలా మందికి రూ.1000 పింఛను అందుతుంది. నాకు నెలకు రూ.500 వస్తున్నాయి. వచ్చే పింఛను డబ్బులు నేటికీ రాలేదు. రూ.4500 ఖాతాలో జమ చేశామని చెబుతున్నారు.. తప్పితే ఖాతాల్లో జమ కాలేదు. చాలా ఇబ్బంది పడుతున్నా. నా పింఛను రూ.1000 అందించేలా చూడాలి. వచ్చిన డబ్బులు నెలనెల అందక బియ్యం కొనుక్కోలేక నానా అవస్థలు పడుతున్నా. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఒక్కసారి సారు తెచ్చి ఇచ్చిండు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పింఛను ఒక్క రూపాయి తీసుకోలేదు.

ఆబ్కారీశాఖకు అధికారులేరి?







బాధ్యతల స్వీకరణకు విముఖత

ఉమ్మడి జిల్లాలో నాలుగు కీలక పోస్టులు ఖాళీ

మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే

ఓవైపు రాష్ట్రప్రభుత్వం డ్రగ్స్, గంజాయి, గుడుంబా నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఉమ్మడి జిల్లాలో గంజాయి, గుడుంబా విక్రయాలు జోరుగా సాగుతున్నాయనడానికి ఇటీవల నమోదవుతున్న కేసులే నిదర్శనం. రాష్ట్రవ్యాప్తంగా మత్తు పదార్థాలను అరికట్టేందుకు మద్యపానం, ఆబ్కారీశాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుండగా ఉమ్మడి జిల్లాలో మాత్రం వాటి నివారణకు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. ఆబ్కారీ శాఖలో భారీ ప్రక్షాళన చేస్తూ గతనెల 18న రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చాలా సంవత్సరాల తర్వాత జరిగిన బదిలీలతో జిల్లాలో ఉన్నతాధికారులతోపాటు ఇన్‌స్పెక్టర్లకు స్థానచలనం కల్పించారు. ఉమ్మడిజిల్లాలోనూ బదిలీ అయిన ఉన్నతాధికారులతో పాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు బాధ్యతల స్వీకరణకు విముఖత చూపుతున్నారు. ఇందుకు గల కారణాలపై 'న్యూస్‌టుడే' కథనం..

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బదిలీలలో భాగంగా ఉమ్మడి జిల్లాలో ఆదిలాబాద్ సూపరింటెండెంట్ అనిత మహబూబ్‌నగర్‌కు, మంచిర్యాల సూపరింటిండెంట్ శ్రీనివాస్ సూర్యాపేటకు బదిలీ అయ్యారు. వీరి స్థానాల్లో ఆదిలాబాద్‌కు వరంగల్ అర్బన్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మిని, కొత్తపల్లిలో సూపరింటిండెంట్‌గా పనిచేసిన నర్సింహారెడ్డిని మంచిర్యాలకు నియమించారు. ఎక్సైజ్‌శాఖ కమిషనర్ చంద్రవదన్ బదిలీలైన అధికారులు తక్షణమే బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. మంచిర్యాల, ఆదిలాబాద్‌కు బదిలీ అయిన రాజ్యలక్ష్మి, నర్సింహారెడ్డిలు ఆయా కేంద్రాలలో బాధ్యతల స్వీకరణకు సుముఖంగా లేకపోవటంతో ఇప్పటివరకు తమ విధులను చేపట్టలేదు. వీరితో పాటు నిర్మల్ సూపరింటిండెంట్ నాగేందర్‌రెడ్డి కొంతకాలంగా దీర్ఘకాలిక సెలవులో ఉండటం, కుమురం భీం జిల్లా ఆసిఫాబాద్ అసిస్టెంట్ సూపరింటిండెంట్ జానయ్య బదిలీ కాగా ఆయన స్థానంలో అధికారిని నియమించకపోవటంతో ఆయా స్థానాల్లోనూ ఉన్నతాధికారుల స్థానాలు ఖాళీగానే ఉన్నాయి. వీరికి తోడు ఇన్‌స్పెక్టర్లు కూడా అధికారుల బాటలోనే పయనిస్తున్నారు. ఉట్నూరు, చెన్నూరు ఇన్‌స్పెక్టర్లతో పాటు మంచిర్యాల డీటీఎఫ్ (టాస్క్‌ఫోర్స్) అధికారులు విధుల స్వీకరణకు విముఖత చూపుతున్నారు. ఉట్నూరుకు సీఐగా పాలకుర్తి సీఐ బి.చంద్రమోహన్, చెన్నూరుకు వి.చంద్రమోహన్ తొర్రూరు నుంచి బదిలీ అయ్యారు. వీరిరువురు ఇప్పటివరకు బాధ్యతలను స్వీకరించలేదు. వరంగల్, కొత్తపేట ప్రాంతాల్లో సూపరింటెండెంట్‌గా పనిచేసినవారు వెనుకబడిన ప్రాంతంగా **(మిగతా 7లో)**

యువతి అదృశ్యం


ప్రేమలత (పాతచిత్రం)

బెజ్జూరు, న్యూస్‌టుడే: బెజ్జూరు మండలంలోని కుకుడ గ్రామానికి చెందిన సద్మేక ప్రేమలత(28) అనే యువతి అదృశ్యమైనట్లు హెడ్ కానిస్టేబుల్ రాంసింగ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 2న పని ఉందని ఇంట్లో చెప్పి సద్మేక ప్రేమలత సిర్పూర్‌కు వెళ్లింది. అప్పటి నుంచి ఇంటికి రాకపోవడంతో వారి బంధువుల ఇండ్లలో కుటుంబీకులు వెదికినా ఆచూకీ లభించలేదు. దీంతో ప్రేమలత తండ్రి సద్మేక భీమయ్య మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రాంసింగ్ తెలిపారు.

బాలిక అపహరణ: ఇద్దరిపై కేసు

మామడ: మామడ నుంచి బాలికను కిడ్నాప్ చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. మామడకు చెందిన జాకీర్ అనే వ్యక్తి బాలికను కారులో ఎక్కించుకొని ఖానాపూర్ తీసికెళ్లాడని అతనికి అఫ్రోజ్ అనే మరో యువకుడు సహకరించారని ఎస్సై చెప్పారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. ఆ ఇద్దరినీ త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

పురుగుల మందు తాగి యువకుడి మృతి

తాండూరు, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేని ఓ యువకుడు ఇంట్లోని పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన కన్నెపల్లి మండలం వీగాంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. వీగాంకు చెందిన కారెం అంజయ్య (18) అనే యువకుడు బుధవారం పురుగుల మందు తాగి మృతి చెందాడు. మొదటి నుంచి మానసికస్థితి సరిగా లేని అంజయ్య బుధవారం ఉదయం ఇంట్లో ఉన్న పురుగుల మందు డబ్బా తెరచి అవగాహన లేక అందులోని రసాయనాన్ని తాగాడు. విషయం గమనించిన అతని తల్లిదండ్రులు వెంటనే ఆసుపత్రి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. మృతుడి తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.


మృతి చెందిన అంజయ్య

విద్యుదాఘాతంతో ఒకరికి గాయాలు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతులు చేపడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి గాయపడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పోశెట్టి అనే వ్యక్తి విద్యుత్తు శాఖలో ఒప్పంద ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం ప్రియదర్శినినగర్ కాలనీలో విద్యుత్తు మరమ్మతులు చేపడుతుండగా 11 కేవీ విద్యుత్తు తీగ తగలడంతో విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. దీంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ప్రాంతీయాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడినుంచి మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.

సర్‌సిల్క్ క్వార్టర్‌లో చోరీ

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే : పట్టణంలోని సర్‌సిల్క్ కాలనీ క్వార్టర్ నెం.4లో చోరీ జరిగినట్లు బాధితుడు షేక్ తాజుద్దీన్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 11వ తేదీన తాజుద్దీన్ తన క్వార్టర్‌కు తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఊరికి వెళ్లారు. బుధవారం వచ్చి చూడగా తన క్వార్టర్ ముందు తాళం పగులగొట్టి, లోపలి బీరువాలను తెరిచి అందులోని 16 తులాల వెండి ఆభరణాలు, రూ.5 వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

ఉరేసుకొని వంచనకు గురైన బాలిక ఆత్మహత్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: తాత్కాలికంగా సంరక్షణ గృహంలో ఉన్న ఓ బాలిక మనస్తాపం చెంది ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. జగద్గిరిగుట్ట పోలీసుల కథనం ప్రకారం... ఆదిలాబాద్ జిల్లా భైంసా మండలం, గుండేగావ్‌కు చెందిన బాలిక(15) స్థానిక పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఆమెను ఓ యువకుడు ప్రేమ పేరుతో వంచించాడు. బాలిక తల్లిదండ్రులు భైంసా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా 376 సెక్షన్ కింద యువకుడిపై కేసు నమోదు చేశారు. బాలిక తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లనని చెప్పడంతో పునరావాస కేంద్రానికి తరలించాలని కోర్టు సూచించింది. అల్విన్ కాలనీలోని ప్రభుత్వ సంరక్షణ గృహానికి ఇటీవల పోలీసులు తీసుకొచ్చారు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె బుధవారం తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సుసైడ్ నోట్‌లో ప్రేమించిన యువకుడి తల్లిదండ్రుల వేధింపుల కారణంగా చనిపోతున్నట్లు రాసి ఉంది. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగావకాశాలు
APPOINTMENTS
కావలెను RBL BANK CSP POINTS
(మిని బ్యాంక్ - ఆధార్ ఆధారంగా మనీ విత్‌డ్రా, డిపాజిట్ మరియు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు) కొరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల వారీగా మరియు గ్రామాల వారీగా కస్టమర్ సర్వీస్ పాయింట్ ఏజెంట్స్ కావలెను.
Note: మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను.
Mobile : 8686860604, 9618725273, 9542896269

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ప్రాణహితలో ఇద్దరి గల్లంతు

సిరోంచా సమీపంలో ఘటన

కోటపల్లి, న్యూస్‌టుడే: జిల్లాకు సరిహద్దు మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరోంచ సమీపంలోని ప్రాణహిత నదిలో బుధవారం ఇద్దరు చిన్నారులు గల్లంతైన సంఘటన తెలుగు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లికి చెందిన తిరుపతి, భూపాలపల్లికి చెందిన సారయ్యల కుటుంబాలు సిరోంచాలో తాత్కాలిక నివాసం ఏర్పరచుకొని వీధుల్లో తిరుగుతూ చిరువ్యాపారం చేసుకుంటున్నారు. ఈక్రమంలో తల్లిదండ్రులు వ్యాపారనిమిత్తం బయటికి వెళ్లగా తిరుపతి కుమార్తెలు స్వప్న (11), స్వరూప, సారయ్య కూతురు వెంకటరమణ (12)లు దుస్తులు ఉతకడం కోసం ప్రాణహిత నదికి వెళ్లారు. పనులు ముగించుకున్న అనంతరం స్వప్న, వెంకటరమణ నీటిలోకి దిగడంతోనే గల్లంతయ్యారు. వారిని కాపాడేందుకు ఒడ్డున ఉన్న స్వరూప ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. వెంటనే కుటుంబసభ్యులు, పోలీసులకు సమాచారం అందించడంతో గడ్చిరొల్లి డీఎస్పీ గజానంద్‌రాథోడ్ ఆధ్వర్యంలో అక్కడి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు గాలింపు చేపట్టినా గల్లంతైన వారి ఆచూకీ లభ్యం కాలేదు.


నదివద్ద రోదిస్తున్న తిరుపతి కుటుంబ సభ్యులు


ఆలం తిరుపతి (పాతచిత్రం)

చెన్నూరు గోదావరిలో యువకుడు

చెన్నూరు: చెన్నూరు పట్టణ సమీపంలోని పంచక్రోశ ఉత్తర వాహిణి గోదావరి నదిలో బుధవారం ఓ యువకుడు గల్లంతయ్యాడు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. భీమారం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆలం తిరుపతి(18) అనే యువకుడు తన తల్లితండ్రులు, బంధుమిత్రులతో కలిసి స్థానిక గోదావరి నదికి పుణ్యస్నానం ఆచరించేందుకు వచ్చాడు. శ్రావణ మాసం అయినందున కుటుంబసభ్యులంతా కలిసి గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసేందుకు ఇక్కడికి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి నదిలో స్నానాలు చేస్తున్న తిరుపతి నదిలో కొంత లోపలికి వెళ్లి స్నానం చేసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో తిరుపతి అకస్మాత్తుగా నీటిలో మునిగి కొట్టుకుపోయాడు. విషయాన్ని గమనించిన అతడి కుటుంబసభ్యులు తిరుపతిని కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. తిరుపతి నీళ్లల్లో కొట్టుకుపోతున్న విషయాన్ని కళ్లారా చూస్తూ ఏమీ చేయలేని పరిస్థితిలో వారంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ప్రవీణ్‌కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. నదిలో గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు గజ ఈతగాళ్లు, పోలీసులు నది వద్దే ఉండి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.


యువకుడి కోసం గాలింపు చేపడుతున్న పోలీసులు, గజ ఈతగాళ్లు

రెండ్రోజుల్లో పాఠశాలకు విద్యుత్తు సదుపాయం

జిల్లా పాలనాధికారి ఆదేశం   పీహెచ్‌సీలో ఆపరేషన్ గది ప్రారంభం

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(పాత) భవనానికి రెండ్రోజుల్లో విద్యుత్తు సదుపాయం కల్పించాలని జిల్లా పాలనాధికారి చంపాలాల్ డిస్కం అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని జడ్పీ పాఠశాల, పెట్రోల్ పంపు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా పాలనాధికారి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సందర్శించారు. గతంలో ఎస్పీఎం యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ పాఠశాలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేసేవారని, ప్రస్తుతం మిల్లు మూతపడినప్పటి నుంచి ఈ పాఠశాలకు విద్యుత్తు సరఫరా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నట్లు ఎమ్మెల్యే జిల్లా పాలనాధికారి దృష్టికి తెచ్చారు. అక్కడి నుంచి జిల్లా పాలనాధికారి చరవాణి నుంచి డిస్కం డివిజన్ డీఈ వాసుదేవ్‌తో మాట్లాడారు. రెండ్రోజుల్లో ఈ పాఠశాలకు విద్యుత్తు సరఫరా చేయాలని, వాటికి అయ్యే ఖర్చును ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తామన్నారు. స్థానిక జడ్పీ పాఠశాలలోని రెండు శిథిలమైన గదులను జిల్లా పాలనాధికారి, ఎమ్మెల్యే పరిశీలించారు. అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పాలనాధికారిని కోరారు. పలువురు విద్యార్థులు సైతం గదుల కొరత కారణంగా సక్రమంగా తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నట్లు పాలనాధికారి దృష్టికి తెచ్చారు. సత్వరమే అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని జిల్లా పాలనాధికారి విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ పాఠశాల ఆవరణలో జిల్లా పాలనాధికారి, ఎమ్మెల్యే రెండు మొక్కలను నాటారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి భిక్షపతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, కుమారస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


శిథిలమైన పాఠశాల భవనాన్ని జిల్లా పాలనాధికారికి చూపుతున్న ఎమ్మెల్యే

శస్త్ర చికిత్సల గది ప్రారంభం

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్(శస్త్ర చికిత్స) గదిని జిల్లా పాలనాధికారి, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్సలకు వినియోగించే యంత్రాలు, ఇతర సామాగ్రిని పరిశీలించారు. యంత్రాల పని తీరును జిల్లా వైద్యాధికారి సుబ్బారాయుడు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసూతి సేవలు జరిగే విధంగా సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రసవ గదిని తనిఖీ చేశారు.

పవర్ ఫౌండేషన్ కృషి అభినందనీయం

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగుల సౌకర్యార్థం పవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అంబులెన్సు సదుపాయం కల్పించడం అభినందనీయమని జిల్లా పాలనాధికారి అన్నారు. పీహెచ్‌సీ అవరణలో ఉన్న ఈ అంబులెన్సును పరిశీలించి, పని తీరుపై సిబ్బందితో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం కిట్ల పంపిణీ

నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలు ఐరన్ లోపంతో ఇబ్బందులు పాలవుతున్నారు. ఇందుకు ప్రత్యేకంగా రాగి పిండి, బెల్లం, వేరుసెనగలు గింజలు ఒక్కో కిలో చొప్పున మూడు కిలోల కిట్లను తయారు చేసి పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని జిల్లా పాలనాధికారి చంపాలాల్ అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో ఎమ్మెల్యే పంపిణీ చేయనున్న ఈ కిట్లపై వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మన్, వైద్యాధికారిణి విద్యావతి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్‌రావు, నియోజకవర్గంలోని వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చొక్కాలలో.. పక్కాగా!

120 దేశీదారు సీసాలు పట్టివేత   దాచుకునేందుకు ప్రత్యేక దుస్తులు

ఆదిలాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: పైనుంచి చూస్తే ఎలాంటి అనుమానం రాకుండా, లోపల సీసాలు దాచుకునేందుకుప్రత్యేక చొక్కాలు కుట్టించుకున్నారు. ఒకటికాదు, రెండుకాదు.. ఏకంగా ఒక్కోచొక్కాకు పదుల సంఖ్యలో జేబులు కుట్టించుకొని వాటిలో 120 దేశీదారు సీసాలు రవాణా చేస్తూ ఆబ్కారీ అధికారుల తనిఖీల్లో అడ్డంగా దొరికిపోయారు. ఆదిలాబాద్‌లోని మహాలక్ష్మి వాడకు చెందిన ఇద్దరు యువకులు దేశీదారు సీసాలు తరలిస్తూ బుధవారం పట్టుబడ్డారు. ఆబ్కారీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నుంచి దేశీదారును జిల్లాకు తీసుకొచ్చి అక్రమ దందా చేయడాన్ని ఒంట పట్టించుకున్న చందు, మునిరాం అందుకోసం ప్రత్యేక ఏర్పాటు చేసుకున్నారు. లెక్కకు మించిన జేబులతో చొక్కాలు కుట్టించుకొని వాటిలో దేశీదారు దిగుమతి చేస్తున్నారు. బుధవారం జిల్లా ఆబ్కారీ అధికారులకు అందిన సమాచారం మేరకు సీఐ లక్ష్మణ్‌రావ్, సిబ్బంది ఇంతియాజ్, రషీద్ ఖాన్, జమీర్, క్రిష్ణ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపడుతున్నారు. అప్పుడే మహారాష్ట్ర నుంచి వచ్చి రైలు దిగిన చందు, మునిరాంలపై అనుమానం వచ్చి తనిఖీ చేయగా, చొక్కా లోపలి భాగంలో దేశీదారు సీసాలు దొరికాయి. 180 ఎంఎల్ సీసాలు 120 స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.


పట్టుబడ్డ సీసాలతో పర్యవేక్షకుడు, ఇతర సిబ్బంది


సీసాలు దాచుకునేందుకు ప్రత్యేకంగా కుట్టించుకున్న చొక్కాలో దేశీదారు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

కిలిమంజారోపై.. మన గిరి కిరణం



కిలిమంజారో శిఖరంపై మల్లేష్

కుమురం భీం జిల్లాకు దక్కిన గౌరవం
మేకల కాపరి ఇంట మెరిసిన ఆణిముత్యం మల్లేష్

ఆసిఫాబాద్ అర్బన్, బెజ్జూరు, న్యూస్‌టుడే :

అది రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన మారుమూల గ్రామం.. కనీసం సదుపాయాలు లేని చిన్నపల్లె.. అక్కడ ఉదయించిందో గిరికిరణం.. నిరుపేద నిరక్షరాస్యులైన కొలాం ఆదిమ గిరిజన తలిదండ్రులు.. రెండో తరగతి పూర్తవగానే ఆసిఫాబాద్‌లోని ఆదిమ గిరిజన గురుకులంలో చేరిన ఆ బాలుడు మొదట్లో చదువులో అంతగా రాణించక పోయినా ఆటలపై ఆసక్తి చూపాడు. చురుకైన విద్యార్థిగా గురువుల దృష్టిని ఆకర్షించి క్రీడల్లో రాణించాడు. ఆత్మవిశ్వాసమే ఆస్తి.. కఠోర సాధనే పెట్టుబడిగా లక్ష్యసాధన కోసం తపించి ఏకంగా ప్రపంచంలో ఎత్తైన పర్వతారోహణపై గురిపెట్టాడు. దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతారోహణ చేసిన ఏకైక విద్యార్థిగా రికార్డు సొంతం చేసుకున్నాడు. తన ఊరు, పాఠశాలతో పాటు కుమురం భీం జిల్లాకు కీర్తికిరీటంగా మెరిశాడు. జిల్లాలోని బెజ్జూరు మండల రెబ్బెన గ్రామానికి చెందిన నాయిని మల్లేష్ ఘనత ఇది. ఈ నెల 14న కిలిమంజారో పర్వతారోహణ చేసి జాతీయ జెండా, కేసీఆర్ చిత్రం పటంతో పాటు మన జిల్లా గిరిజన ఉద్యమకారుడు కుమురం భీం చిత్రపటాన్ని ప్రదర్శించిన ఆదివాసీ బిడ్డ మనోడు కావడం జిల్లావాసులందిరికీ గర్వకారణం.


కిలిమంజోరాపై త్రివర్ణ పతాకం ఎగురవేస్తున్న మల్లేష్ బృందం

జిల్లాలోని బెజ్జూరు మండల రెబ్బెన గ్రామానికి చెందిన కొలాం గిరిజనులు నాయిని అర్జయ్య, పున్నక్కల నలుగురు సంతానంలో చిన్నవాడు మల్లేష్. తనకున్న పది మేకలకు తోడుగా ఇతరులకు చెందిన మరో 30 మేకలను కలుపుకొని అర్జయ్య మేకల కాపరిగా కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. భర్తకు తోడుగా పున్నక్క వ్యవసాయ కూలీగా పని చేస్తోంది. పనికి వెళ్లక పోతే పూట గడవని స్థితిలో పెద్ద కుమారున్ని, ఇద్దరు కూతుర్లని పెద్దగా చదివించలేక పోయారు. చిన్నవాడైన మల్లేష్‌ను చదివించాలన్న ఆలోచనతో రెండో తరగతి పూర్తికాగానే ఆసిఫాబాద్‌లోని ఆదిమ గిరిజన గురుకుల విద్యాలయంలో మూడో తరగతిలో చేర్పించారు. ప్రస్తుతం ఈ పాఠశాలలోనే పదో తరగతి చదువుతున్న మల్లేష్ క్రీడల్లో రాణిస్తూ పర్వాతారోహణను లక్ష్యంగా పెట్టుకున్నాడు.

కిలిమంజారోపై తొలి గిరిజన తేజం మనోడే

దక్షిణాఫ్రికాలోని అత్యంత ఎత్తైన కిలిమంజారో పర్వతారోహణకు మన దేశంలోని 13 మందితో కూడిన బృందం బయలుదేరి వెళ్లగా అందులో మన రాష్ట్రం నుంచి ఇద్దరు. వీరిలో గిరిజన విద్యాలయాల నుంచి వెళ్లింది మన మల్లేష్ ఒక్కడే కావడం కుమురంభీం జిల్లాకు గర్వకారణం. 5835 మీటర్ల ఎత్తున ఉన్న ఈ పర్వతంపైకి ఈ నెల 14న బృందంతో కలిసి లక్ష్యాన్ని చేరుకున్నాడు. అక్కడ జాతీయ పతాకంతో పాటు, అంబేద్కర్, సీఎం కేసీఆర్, కుమురం భీం జిల్లా స్ఫూర్తిదాత, ఉద్యమకారుడు కుమురం భీం చిత్రపటాలను ప్రదర్శించి చారిత్రాత్మక విజయాన్ని సాధించాడు. మన జిల్లా కీర్తికిరీటంగా నిలిచాడు.

పాఠశాలలో సంబరాలు..

విద్యార్థి మల్లేష్ ప్రపంచంలో ఎత్తైన పర్వతాల్లో ఒకటైన కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి కుమురం భీం చిత్రపటాన్ని కూడా ప్రదర్శించిన వార్త విన్న జిల్లా కేంద్రంలోని పీటీజీ గురుకులంలో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు సంబరాల్లో మునిగితేలారు. మల్లేష్ పట్టుదల గల విద్యార్థి అని, క్రమశిక్షణకు మారుపేరని పాఠశాల ప్రిన్సిపల్ ఉప్పలయ్య, హౌజ్‌మాస్టర్ సత్యనారాయణ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ లక్ష్యం కోసం కష్టపడే విద్యార్థిగా గుర్తింపు పొందడంతోనే పర్వతారోహణకు ఎంపికయ్యాడని వివరించారు. ఓ కుగ్రామంలోని బీద ఆదిమ గిరిజన కుటుంబం నుంచి వచ్చిన మల్లేష్ కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి అరుదైన చరిత్రను నెలకొల్పాడని కొనియాడారు. ఈనెల 19న మల్లేష్ ఇక్కడికి వస్తున్నందున్న ఆరోజు సంబరాలు జరిపేందుకు సిద్ధమవుతున్నారు.

భగవంత్‌రావు స్ఫూర్తిగా.. కిలిమంజారో లక్ష్యంగా..

తెలంగాణా ఆదిమ గిరిజన గురుకుల(పీటీజీ) విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న నాయిని మల్లేష్ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారు. క్రమశిక్షణతో లక్ష్యసాధన కోసం కఠోరంగా శ్రమించే తత్త్వం ఉన్న విద్యార్థి. ఖోఖో, వాలీబాల్, పరుగు పందెంలో రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నాడు. గతేడాది ఈ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి టేకం భగవంత్‌రావు గురుకులాల రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రోత్సాహంతో రీనాక్ పర్వతాన్ని అధిరోహించి రికార్డు నెలకొల్పాడు. భగవంత్‌రావును స్ఫూర్తిగా తీసుకున్న మల్లేష్ తాను కూడా అతి ఎత్తైన పర్వతారోహణ చేయాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాడు. తన తపనను వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, సారంగపాణిలకు, పాఠశాల ప్రిన్సిపల్‌కు విన్నవించాడు. దీంతో వారు గురుకుల విద్యాలయాల కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌కు దృష్టికి తీసుకెళ్లడంతో పర్వతారోహణ శిక్షణకు ఎంపికయ్యాడు. గతేడాది మన రాష్ట్రంలోని భువనగిరి గుట్ట వద్ద శిక్షకులు శేఖర్‌బాబు నేతృత్వంలో శిక్షణ పొందాడు. ఈ ఏడాది జూన్ మాసంలో కులూమానాలి వద్ద కూడా మల్లేష్ పర్వతారోహణలో కఠోర శ్రమకోర్చి శిక్షణపూర్తి చేసుకున్నాడు.



నమ్మలేక పోతున్నాం..
- అర్జయ్య, పున్నక్క, తలిదండ్రులు

మా బిడ్డ మల్లేష్ ప్రపంచంలో ఎత్తైన ఒక పర్వతాన్ని ఎక్కాడని విని సంబరపడిపోయాం. ఆనందంతో మాకు ఆకలి కావడం లేదు. అందరూ ఫోన్లు చేసి, కలిసి మీ కొడుకు చరిత్ర సృష్టించాడని, గొప్పోడయ్యాడని చెబుతుంటే సంతోషంతో కళ్లనీళ్లు తిరుగుతున్నాయి. మా ఊరంతా సంబరపడిపోతున్నారు. ఇంతకంటే ఇంకా మాకేం కావాలి. గరీబోళ్ల వాడు బాగా చదువుకొని బాగుపడితే చాలు.

చిన్నరాస్పల్లిలో జిల్లాస్థాయి ఫుట్‌బాల్ పోటీలు

దహెగాం, న్యూస్‌టుడే : మండలంలోని చిన్నరాస్పల్లి జిల్లా పరిషత్తు సెకండరీ పాఠశాలలో ఈ నెల 18న బాలబాలికల ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు స్కూల్ గేం ఫెడరేషన్ సెక్రెటరీ మిట్టపల్లి రమేష్, ఆర్గనైజర్ ఠాకూర్ జితేందర్‌సింగ్ తెలిపారు. ఈ పోటీల్లో అండర్ 14, అండర్ 17 బాలబాలికల ఫుట్‌బాల్ సెలక్షన్స్, పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ధ్రువపత్రాలు, బోనాఫైడ్, ఆధార్ కార్డు నకళ్లతో హాజరు కావాలని సూచించారు. జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలను జయప్రదం చేయాలని కోరారు.

బేర్‌ఫూట్ టెక్నీషియన్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే : జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఒప్పంద పద్ధతిలో పని చేసేందుకు బేర్‌ఫూట్ టెక్నీషియన్ పోస్టులకు ఎస్టీ ఎస్సీ ఉపాధి హామీ పథకం కూలీ కుటుంబాల యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి డా. ఈ. శంకర్ ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు 18 నుంచి 44 ఏళ్ల లోపు ఉండాలన్నారు. (ఎస్సీ, ఎస్టీలకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల మినహాయింపు ఉంటుంది). జిల్లాకు చెందిన వారై ప్రభుత్వం గుర్తించిన విద్యా సంస్థల నుంచి సివిల్ ఇంజినీరింగ్ డిప్లమా ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఉపాధి హామీ పథకంలో 2015-16 నుంచి 2017-18 జూన్ వరకు కనీసం ఒక్క రోజు పని చేసిన ఎస్సీ/ఎస్టీ కుటుంబాలకు చెందిన ఉపాధి కూలీలై ఉండాలని పేర్కొన్నారు. సాంకేతిక సహాయకుల నియామకం కోసం గతంలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ ఈ పోస్టులకు దరఖాస్తులు చేయాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో ఎస్సీలకు 01, ఎస్టీలకు 11 పోస్టులు ఉన్నాయన్నారు. ఆసక్తి, అర్హత గల యువత ఈ నెల 17 నుంచి 23వ తేదీ సా. 5. 00 గంటల వరకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఏడీఐఎల్‌ఏబీఏడీ. టీఈఎల్‌ఏఎన్‌జీఏఎన్‌ఏ. జీఓవీ. ఐఎన్ అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యం

రెబ్బెన, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం తెరాస ప్రభుత్వం పని చేస్తుందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. కొండపల్లి గ్రామంలో బుధవారం హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆమె కొండపల్లి బోరింగ్, కొండపల్లి గ్రామంలోని రహదారికి ఇరువైపుల మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం హనుమాన్ మందిరం సమీపంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని మూడేళ్ల కాలంలో తెరాస ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు పింఛన్లు ఎప్పుడులేని విధంగా నాలుగు రేట్లు పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీళ్లు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. ప్రతి గ్రామంలో మొక్కలు నాటి పచ్చదనంతో నింపాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కార్నాథం సంజీవ్‌కుమార్ పలు సమస్యలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. కొండపల్లి, రాంపూర్ గ్రామాల రహదారి బురదమయంగా ఉండటంతో ప్రజలు నడవ లేకపోతున్నారని, బీటీ రోడ్డు మంజూరు చేయాలని, మంచి నీటి సమస్యను తీర్చాలని, యువకుల కోసం క్రీడా స్థలం కేటాయించాలని, రెండు గ్రామాల్లో సీసీ రోడ్ల కోసం నిధులు మంజూరు చేయాలని, వట్టి వాగు నీళ్లు రాంపూర్ వరకు అందేలా చూడాలని, పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండపల్లి, రాంపూర్ రహదారులను బీటీ రోడ్లుగా మార్చేందుకు రూ. 1. 60 కోట్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీటీ రోడ్డుపై వచ్చే ఓట్లు అడుగుతానని చెప్పారు. నవంబర్ నెలలో ప్రతి ఇంటికి నీళ్లు ఇచ్చేందుకు మరో 10 రోజుల్లో కొబ్బరికాయ కొట్టి పైపు లైను పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. యువకులకు క్రీడా మైదానం కోసం స్థలం కేటాయించాలని తహసీల్దార్‌కు చెప్పనున్నట్లు తెలిపారు. కొండపల్లి పాఠశాలలో ప్రహారీ నిర్మించేందుకు నిధులు, కొండపల్లి గ్రామంలో సీసీ రోడ్లు కోసం రూ. 10 లక్షల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కైర్‌గాం, రాంపూర్‌లో సీసీ రోడ్లకు సైతం మరో రూ. 5 లక్షల ఇస్తున్నట్లు తెలిపారు. వట్టివాగు ఈఈతో మాట్లాడి కొండపల్లి, రాంపూర్ గ్రామాల వరకు సాగు నీరందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా పలువురు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు.


పాదయాత్రగా వస్తున్న ఎమ్మెల్యే, ప్రజలు


మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

కొండపల్లికి వచ్చిన ఎమ్మెల్యేకు ఎంపీపీ కార్నాథం సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎడవెల్లి బోరింగ్ నుంచి కొండపల్లి వరకు యువకులు ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఆజ్మీర బాబురావు, సర్పంచులు మాంతుమేర, కార్నాథం సులోచన, మార్కెటు కమిటీ ఉపాధ్యక్షురాలు కె. శంకరమ్మ, ఉప సర్పంచులు హరిప్రసాద్‌చారి, రవినాయక్, మాజీ సర్పంచులు సంజీవ్‌గౌడ్, కార్నాథం వెంకటేష్, వట్టివాగు చైర్మన్ కె. పెంటయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, నాయకులు ఆత్మరాంనాయక్, మహేష్‌గౌడ్, భీమయ్య పాల్గొన్నారు.

SRR COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
Affiliated to JNTUH, Approved by PCI, AICTE, New Delhi & Govt. of Telangana
Valbhapur (V), Elkathurthy (M), Warangal Urban Dist. - 505 476
Ph:9866108056
B-CATEGORY ADMISSION NOTIFICATION
Applications are invited from eligible candidates for admission into the following courses under Category-B Seats for the academic year 2017-18.

Course	Intake	'B'Category Seats (30%)	EAMCET CODE
B.Pharmacy	50	15	SRCP
Pharm.D	30	09	SRCP
M.Pharmacy (Pharmaceutics)	15	04	SRCP1
M.Pharmacy (Pharmacology)	15	04	SRCP1

Applications can be either obtained free of cost from the institute on all working days between 9.30AM – 4.30PM or download from the website **www.srrcops.org.** The filled in application should reach on or before 26.08.2016. Admissions are made as per Govt. of Telangana. **Sd/- Secretary**

ఆసిఫాబాద్

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: జాతీయ సార్వత్రిక పాఠశాల విద్య పరీక్ష(ఎన్ఐఓఎస్)ను ఈ నెల 20న జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని పాలనాధికారి చంపాలాల్ పేర్కొన్నారు. బుధవారం దీనికి సంబంధించి వయోజన విద్య ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వయోజనులను అక్షరాస్యులుగా మార్చేలా కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఏపీఓ మాట్లాడుతూ పరీక్ష ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందన్నారు. జిల్లాలో 2800 మంది పరీక్ష రాయబోతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సమన్వయకర్త ప్రతాప్ ఇతర ఎంసీఓలు పాల్గొన్నారు.



ఝరిలో టీకాలపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మీజిల్స్ - రూబెల్లా టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గాదిగూడ (నార్నూర్), న్యూస్‌టుడే: రేపు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మీజిల్స్-రూబెల్లా టీకాల కార్యక్రమాన్ని నార్నూర్, గాదిగూడ మండలాల అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు కలిసి విజయవంతం చేయాలని ఝరి పీహెచ్‌సీ వైద్యాధికారి డా. మహ్మద్ అబ్దుల్ రవూఫ్ సూచించారు. ఆయన బుధవారం ఝరి పీహెచ్‌సీ అధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈ వెంకటేశం, ఆరోగ్య పర్యవేక్షకుడు ఆడే సంజీవ్‌కుమార్, ఝరి ఆశ్రమ ప్రధానోపాధ్యాయుడు జాదవ్ సురేష్, వార్డెన్ మల్లారెడ్డి, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సిర్పూర్(యు): రూబెల్లా, తట్టు వంటి రెండు రకాల వ్యాధులను ఒకే టీకాతో నివారిద్దామని సిర్పూర్(యు), ఆసుపత్రి సిబ్బంది ఏఎన్ఎంలు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆశా కార్యకర్తలు మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఫణీందర్ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు 9 నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య వయసు కలిగిన చిన్నారులకు తట్టు, రూబెల్లా టీకాలు వేస్తారన్నారు. సర్పంచి అర్క నాగోరావు, ఆరోగ్య పర్యవేక్షకులు నీలకంఠం, ఏఎన్ఎంలు హంస, కవిత, రాధిక, ఆశ కార్యకర్తలు మాధవి, గిరిజబాయి తదితరులు ఉన్నారు.

జైనూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 17 నుంచి ప్రారంభించనున్న రుబెల్లా, తట్టు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పొచ్చం లొద్ది గ్రామంతో పాటు మండల కేంద్రంలోని ఆసుపత్రి నుంచి ప్రదాన రహదారి గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు లక్ష్మికుమారి, కిశోర్, రమేశ్, భరత్, జలపత్, వినోద్, జీవన్, ఆనర్తి, జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: రెబ్బెన ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు మీజిల్స్ రూబెల్లా టీకా వేయిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రభుత్వ వైద్య బృందంతో టీకాలు వేయిస్తామని, తల్లిదండ్రులు తప్పకుండా పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు.

తిర్యాణి: తిర్యాణి మండలం మణిక్యాపూర్ గ్రామంలోని రొంపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు రూబెల్లా టీకాపై విద్యార్థులకు అవగాహన హెచ్‌ఈ రశీద్ కల్పించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఈటీకా వేస్తామన్నారు.

బీఎస్ఎన్ఎల్ సేవల్లో తరచూ అంతరాయం

కెరమెరి, న్యూస్‌టుడే : బీఎస్ఎన్ఎల్ సేవల్లో తరచూ అంతరాయం కలగడంతో వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. నాలుగు రోజులుగా బీఎస్ఎన్ఎల్ సేవలు లేకపోవడంతో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయల్లో, వ్యాపార సముదాయాల్లో ఆన్‌సేవలు నిలిచిపోయాయి.

చినుకు రాలక.. పంట ఎదగక

✦ దిగుబడిపై సన్నగిల్లుతున్న ఆశ ✦ ఆందోళనలో అన్నదాత

తిర్యాణి, న్యూస్‌టుడే

విత్తనాలు మొలకెత్తి ఎదిగే సమయంలో వర్షాలు ముఖం చాటేయడంతో మొక్కలో ఎదుగుల లోపించడమే కాకుండా ఎండిపోతున్నాయి. ఆరుతడి పంటలైన తమకు కొంతైనా దిగుబడి వస్తుందని ఆశతో తిర్యాణి మండలంలో సాగు చేసిన పెసర పంట చేతికందే దశలో చేజారిపోయింది. పప్పుల ధరలు ఆకాశన్నంటిన నేపథ్యంలో తమ చేలలోనే పప్పు దినుసులు పండించుకోవాలనే ఆశతో మండలంలో పలు గ్రామాల్లోని రైతులు పెసరు పంట సాగు చేశారు. మండలంలో మొర్రిగూడ, ఇర్కపల్లి, రాళ్లకన్నెపల్లి, గిన్నెధరి, సూంగపూర్, మోహింద, తిర్యాణి, మణిక్యాపూర్, మంగీ తదితర గ్రామాల్లో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పెసరు పంటపై ఆసక్తి కనబర్చారు. మండలంలో 450 ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అంచనా. ఈ ఖరీఫ్ సీజన్‌లో జూన్ మాసంలో 431 మి.మీటర్ల వర్షపాతం, జులై మాసంలో 93 మి.మీ, ఆగస్టు 15 వరకు 40 మి.మీటర్ల వర్షం నమోదైంది. ఎదిగే దశలోనే వర్షాలు ఎడమొహం చూపడంతో కాత లేకుండా పోయింది. సాగుకు వెచ్చించిన పెట్టుబడులు అప్పులుగా మిగిలిపోనున్నాయి. ఆరుగాలం శ్రమించిన కష్టం వృథా కాగా, అప్పులు భారంగా మారాయి. ఈ ఏడాది ఆరుతడి పంటలైనా తమకు దిగుబడులు వస్తాయనే ఆశతో పెసరు పంట వేసుకున్నప్పటికీ ఎదుగుదల సమయంలో వర్షాలు లేకపోవడంతో దిగుబడిపై ఆశలేకుండా పోయింది. ఈ ఏడాది పప్పు దినుసుల ధరలు విపరీతంగా పెరగటంతో ఇంటి అవసరాలకు సరిపడా పప్పు ధాన్యాలు పండించుకుంటామనే ఆశతో వేసుకున్న పెసర వర్షాలు లేకపోవటంతో నష్టం వాటిల్లింది. ఖరీఫ్‌లో వేసిన పెసరు పంట ఏటా ఆగస్టులో చేతికందుతోంది. పొలాల పండుగకు తాము పండించిన పంటతోనే వివిధ పిండి వంటకాలు చేసుకునే వాళ్లమని, ఈ ఏడాది దుకాణాల్లో కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



ఎదుగుదల లేని పెసర పంట

శ్రమంతా వృథా..

- కుడిమెత జమునబాయి మొర్రిగూడ



ఆరుగాలం కష్టపడిన శ్రమంతా వృథా అయింది. రెండెకరాల్లో పెసరు సాగు చేశా. విత్తనాలు విత్తే సమయంలో సరిపడా వర్షాలు కురువగా మొక్కలు పెరిగే సమయంలో వర్షాలు లేక పెరగలేదు. దీంతో దిగుబడి వచ్చే అవకాశం లేదు. సాగు చేసిన పెసరు పంటలో నయా పైసా ఆదాయం రాని పరిస్థితి నెలకొంది.

ధర పెరగడంతో సాగు చేశా..

- కుమురం చిన్ను, ఇర్కపల్లి



ఈ ఏడాది పప్పు దినుసుల ధరల విపరీతంగా పెరగటంతో ఇంటి అవసరాలకు సరిపడా పప్పు ధాన్యాలు పండించుకుంటామనే ఆశతో వేసుకున్న పెసరు వర్షాలు లేకపోవటంతో దిగుబడి వచ్చే అవకాశం లేదు. మొదటి నుంచి వర్షాలు సరిగా పడక పంటలు దెబ్బతింటున్నాయి. ఏటా కష్టాలు తప్పడం లేదు.

నల్లరేగడి భూముల్లో పంట ఆశాజనకంగా ఉంది

- ఏవో తిరుమలేశ్వర్, తిర్యాణి

పెసర పంట 60 రోజలకు చేతికి వస్తుంది. విత్తే సమయంలో వర్షాలు ఉండగా, విత్తిన 30 రోజుల్లో వర్షాలు లేక ఎదుగుదల లేదు. మండలంలోని నల్లరేగడి భూములో పెసరు పంట ఆశాజనకంగా ఉండగా, ఎర్రనేలలు, గరప నేలల్లో వర్షాలు లేక ఎదుగుదల లేదు. ఎకరానికి 2 నుంచి 3 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం పరిస్థితిలో క్వింటాలు వరకు దిగుబడి రావొచ్చు.

నార్నూర్ - భీంపూర్‌లో ఘనంగా తీజ్ మహోత్సవం



నార్నూర్‌లో తీజ్‌తో చిన్నారి

నార్నూర్, న్యూస్‌టుడే: మండలంలోని నార్నూర్ భీంపూర్ తాండాల్లో బుధవారం లంబాడ-బంజారాలు ఘనంగా తీజ్ మహోత్సవాలను ముగింపు మహోత్సవాలను నిర్వహించారు. భీంపూర్‌లోని జాదవ్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఆటపాటలతో లంబాడ యువతులు, చిన్నారులు తీజ్ కార్యక్రమంలో నృత్యాలు చేశారు. సాంప్రదాయ దుస్తుల్లో సేవాలాల్ మహరాజ్ పాటలు పాడుతూ భక్తి శ్రద్ధలతో తీజ్‌కు ముగింపు పలికారు. నార్నూర్ మండల కేంద్రంలోని రాథోడ్ హర్షితనాయక్ అనే చిన్నారి తీజ్ సందర్భంగా స్వయంగా పాటలు పాడుతూ నృత్యం చేసి చూపరులను ఆకట్టుకుంది. అనంతరం గ్రామస్థులు సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ జాధవ్, రాథోడ్ సికందర్ నాయక్, గజేందర్ నాయక్, కొర్రల మహేందర్, గ్రామస్థులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



భీంపూర్‌లో తీజ్‌తో యువతులు, మహిళలు

శాంతియుతంగా పండగలు చేసుకోవాలి

జైనూరు, న్యూస్‌టుడే : కులమతాలకతీతంగా ప్రజలందరూ కలిసికట్టుగా శాంతియుతంగా పండగలు చేసుకోవాలని ఎస్ఐ రామారావు పేర్కొన్నారు. బుధవారం జైనూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడారు. కులమతాలకతీతంగా సంస్కృతి సంప్రదాయాలకు భంగం కలగకుండా.. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా సోదర భావంతో ఉత్సవాలు నిర్వహించాలన్నారు. అసాంఘిక శక్తులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరముందని సూచించారు. సమాజంలో మతసామరస్యంగా.. అన్ని వర్గాల ప్రజలు కలుపుగోలుగా పండగలు నిర్వహించడమే మానవ లక్షణమన్నారు. మండల కేంద్రంలోని గణేష్ ఉత్సవ కమిటీలు ముందు జాగ్రత్తగా అనుమతి తీసుకోవాలని నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు, కులపెద్దలతో మరోసారి శాంతి కమిటీ నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం పంద్రాగస్టు వేడుకల్లో ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న ఏఎస్ఐ జాదవ్ రాంధన్, ఇన్‌ఛార్జి ఎస్ఐ రామారావుకు గ్రామపెద్దలు శాలువా కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో సర్పంచి మెస్రం లక్ష్మణ్, బంజార సమాజ్ అధ్యక్షుడు రాథోడ్ రాంధన్, కోఆప్షన్ సభ్యుడు సుబుర్‌ఖాన్, బుట్టొఖాన్, ఇంతియాజ్, ముత్యప్‌వార్ రమేశ్, బతానే గోపాల్, కిశోర్, గిత్తెగోపినాథ్, మున్నా, జాదవ్ గణపత్, ఆత్రం శంకర్, కుమ్ర శంకర్, చాంద్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ రామారావు



కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేస్తున్న ఉట్నూర్ ఆర్డీఓ విద్యాసాగర్

కళ్యాణలక్ష్మీ - షాదీముబారక్ నిరుపేద ఆడపడుచులకు వరం

ఉట్నూర్ ఆర్డీఓ విద్యాసాగర్

నార్నూర్: కళ్యాణలక్ష్మీ - షాదీ ముబారక్ పథకం నిరుపేద ఆడపడుచులకు వరంగా మారిందని ఉట్నూర్ ఆర్డీఓ విద్యాసాగర్ అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆ పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంతో ఎంతో మంది పేద యువతులకు లబ్ధి చేకూరిందన్నారు. నార్నూర్, గాదిగూడ మండలాల తహసీల్దార్లు ముంజం సోము, సంధ్యారాణి, ఎంపీపీ రాథోడ్ గోవింద్‌నాయక్, జడ్పీటీసీ సభ్యురాలు పుష్కర్ రూపావతి, ఎంపీటీసీ సభ్యుడు ఆడే సురేష్, ఉమ్రి సర్పంచి సంతోష్, తెరాస మండలాధ్యక్షుడు హన్ను, ఏఎంసీ ఉప ఛైర్మన్ ఉర్వేత రూప్‌దేవ్, టీఆర్ఎస్వీ నియోజకర్గం ఉపాధ్యక్షుడు కొర్రల మహేందర్, తెరాస జిల్లా నాయకుడు చంద్రశేఖర్ లోఖండే, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అనాథ పిల్లల కోసం విరాళం

రెబ్బెన: రెబ్బెన మండలం లేతన్‌గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అనాథ పిల్లల కోసం నగదు అందజేశారు. మంచిర్యాలలో అనాథ పిల్లల కోసం నడిపిస్తున్న డైమండ్ చారిటబుల్ ట్రస్టు స్వచ్ఛంద సంస్థకు విద్యార్థులు తన వంతు ఆర్థిక సహాయం అందించేందుకు విరాళాల కింద సేకరించిన మొత్తం రూ.2110 నగదును ఆ సంస్థ ఛైర్మన్ సంతోష్, రంజిత్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడిపట్ల రవికుమార్ మాట్లాడుతూ అనాథ పిల్లల కోసం ఇచ్చిన విరాళాలను వారి అభివృద్ధి కోసం వినియోగించుకోవాలన్నారు.

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు
కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80085 52977
ప్రతిరోజూ ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఆసిఫాబాద్

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

వాంకిడి: ప్రభుత్వ శాఖల అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కానందున బుధవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎంపీపీ దుర్గం ఆర్తిక అధ్యక్షత మండల సర్వసభ్య సమావేశం ప్రారంభం కాగా కొందరు సభ్యులు హాజరయ్యారు. పలు శాఖలకు సంబంధించిన అధికారులు హాజరు కాకపోవటంతో సమస్యల గురించి ఎవరిని ప్రశ్నించేదని అధికారులు రాకుండా సమావేశం నిర్వహించడం ఎందుకని సభ్యులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. అధికారులు సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. సభను వాయిదా వేసి తిరిగి నిర్వహించాలని సభ్యులు డిమాండు చేశారు. దీంతో సభను వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ అర్జున్‌పవార్ ప్రకటించారు. తదుపతి సమావేశం తేదీని ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

రెబ్బెన: రెబ్బెన మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఉదయం 11 గంటల వరకు జరగాల్సిన సమావేశం అనివార్య కారణాల వల్ల మధ్యాహ్నం 2.30 నిమిషాల వరకు ప్రారంభం కాలేదు. అప్పటికే అధికారులు, కొంత మంది ప్రజాప్రతినిధులు వచ్చి నిరీక్షించారు. దీంతో నంబాల ఎంపీటీసీ సభ్యుడు కొవ్వూరి శ్రీనివాస్, సింగిల్‌విండో అధ్యక్షుడు గాజుల రవీందర్, గంగాపూర్ సర్పంచి ముంజం రవీందర్‌లు కాసేపు కార్యాలయం ముందు నిరసన తెలిపారు. కాగా కొండపల్లి గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమంలో హరిత హారం ఉండటంతో ఆలస్యమైందని, సమయం లేనందున వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ కార్నాథం సంజీవ్‌కుమార్ ప్రకటించారు. మళ్లీ త్వరలో మండల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎంపీపీ కార్నాథం సంజీవ్‌కుమార్



ఆశ్రమ పాఠశాలలో దస్త్రాలను పరిశీలిస్తున్న ఎంఈవో మల్లయ్య

విద్యార్థులకు చదవడం, రాయడం వచ్చేలా చూడాలి

కెరమెరి: ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో మల్లయ్య అన్నారు. బుధవారం మండలంలోని అనార్‌పల్లి ఆశ్రమ పాఠశాల, చందుగూడ, మెట్టపిప్రి, జైరాంగూడ, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా త్రీఆర్స్‌కు సంబంధించిన పలు దస్త్రాలను, విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. ఎల్‌ఈపీ కార్యక్రమంలో భాగంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి అందరికి కనీస సామర్థ్యాలు పెంపొందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

లచ్చుగూడలో ఏకోపాధ్యాయ పాఠశాల పునఃప్రారంభం

జైనూరు: మండలంలోని జండగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని లచ్చుగూడ గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏకోపాధ్యాయ పాఠశాలను బుధవారం సర్పంచి జాదవ్ రుక్మాబాయి, క్లస్టర్ హెచ్.ఎం పరశురాం, ఎస్‌సీఆర్పీ ఉయిక శంకర్ పునఃప్రారంభించారు. లచ్చుగూడ, రాంనగర్ గ్రామాలకు చెందిన 15 మందికి పైగా పిల్లలు రెండు కిలోమీటర్ల దూరంలోని ఆల్లీగూడ గ్రామానికి వ్యయప్రయాసలుకోర్చి వెళ్లేవారు. ఈ విషయమై పలు మార్లు జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి గ్రామస్థులు తీసుకెళ్లడంతో ఎట్టకేలకు గ్రామంలో ఏకోపాధ్యాయ పాఠశాలను ప్రారంభించారు. బోధన కోసం సీఆర్టీని నియమించడంతో ఆయా గ్రామాల గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మెస్రం బారిక్‌రావు, నాగోరావు, రాంచందర్, సీఆర్పీ కల్పన తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కోవ లక్ష్మి

కెరమెరి, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని మోడి, సూర్ధాపూర్, ఖైరి, అంతపూర్, గోయాగాం, కోటారి గ్రామ పంచాయతీలోని గిరిజనేతరులకు పహాణీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనేతరులు సాగు చేస్తున్న భూములకు పహాణీలను నిలిపివేసి, వారి జీవితాలను దుర్భరం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని విమర్శించారు. తెరాస ప్రభుత్వం ఆదివాసీ హక్కులకు భంగం వాటిల్లకుండా గిరిజనేతరులు బ్యాంకు నుంచి రుణాలు పొందడం, ఆర్థికంగా బలోపేతం కోసం పహాణీలు ఇస్తోందన్నారు. వచ్చే ఏడాది నుంచి రైతులకు ఎకరానికి రూ.4 వేలు ఇవ్వనున్నట్లు సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, పింఛను వంటి సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. హరితహారంలో భాగంగా అంతకు ముందు గ్రామ పంచాయతీ, బీసీ వసతి గృహంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా ఛైర్మన్ కనక యాదవ్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు అబ్దుల్‌కలాం, ఎంపీపీ మాచర్ల గణేష్, ఎంపీడీవో వేణు, తెరాస మండల అధ్యక్షుడు ఉత్తంనాయక్, ఎంపీటీసీ సభ్యుడు ఇఫ్తేకార్, కో ఆప్షన్ సభ్యుడు కుతుబోద్దిన్, సర్పంచులు సుంగుబాయి, శంకర్‌నాయక్, జలపతిరావు, పరమేశ్వర్, ఏపీవో నగేష్, నాయకులు యునీస్, శివాజీనాయక్, నాందేవ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి



అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన
మీ కుటుంబసభ్యులు/ ఆత్మీయుల
అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి మరియు జయంతి
ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో
ప్రచురించేందుకు సంప్రదించండి.
GST 5% వర్తిస్తుంది
80085 13430

ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలి

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేసి క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఖాండ్రే విశాల్ అన్నారు. బుధవారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మండల స్థాయిలో తీసుకొచ్చి పరిష్కరించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మండల నాయకులు, కార్యకర్తల కృషితోనే జిల్లాలోనే ఉత్తమ మండల అధ్యక్షుడిగా గుర్తింపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో భాజపా మండల కార్యదర్శులు గుండా శంకర్, నిర్మల, ఉపాధ్యక్షులు గణపతి, గోపాల్, కోశాధికారి రాధిక, నాయకులు రాజన్న, మొండన్న, హెచ్ రాజన్న, కార్యకర్తలు శిరిష్, ఆశీష్, సాయి, విజయ్, శేఖర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భాజపా మండల అధ్యక్షుడు ఖాండ్రే విశాల్

ప్రారంభమైన ఇంటింటా సర్వే

వాంకిడి, న్యూస్‌టుడే : భూముల వివరాలను నమోదు చేసేందుకు రెవెన్యూ శాఖా ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటా సర్వే బుధవారం మండలంలో అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సవ్వాతి, వెల్గి గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటింటా సర్వే నిర్వహించారు. సవ్వాతిలో తహసీల్దార్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. రైతుల నుంచి భూములకు సంబంధించిన వివరాలను తెలుసుకుని నమోదు చేశారు. సవరణలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు లక్ష్మయ్య, విజయ్, విశ్వాస్, సురేష్, కనకేశ్వర్ పాల్గొన్నారు.

జైనూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర భూసర్వే గ్రామసభలు ప్రారంభమయ్యాయి. బుధవారం మండలంలోని మార్లవాయి, ఉషేగాం గ్రామ పంచాయతీల్లోని అనుబంధ గ్రామాల్లో రెండు బృందాలుగా ఏర్పడి రెవెన్యూ అధికారులు గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శంకర్ గౌడు, సర్పంచులు మడావి భీంరావు, మెస్రం గోవింద్‌రావు, ఆర్.ఐ బాబుసింగ్, వీఆర్వోలు ఆత్రం రాజు, శంకర్, మీరాబాయి, రజనీకాంత్, శశికళ, దమోదర్, పార్వతి, సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ పట్టణం: రైతుల భూమి వివరాలు పకడ్బందీగా ఉండాలన్నా ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వే ప్రారంభించింది. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని అడ, వాడిగూడ గ్రామాల్లో గ్రామ రెవెన్యూ అధికారులు దేవేందర్, అహ్మద్, ప్రమీల ఇంటింటికి తిరుగుతూ రైతుల పట్టా పాసుపుస్తకాలను, పహాణీలను పరిశీలించారు. అనంతరం గ్రామసభను నిర్వహించి రైతులకు సంబంధించిన భూమి వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ భూ సర్వే పూర్తయిన తర్వాత భూ రికార్డులను సరిచేసి కొత్త పట్టా పాసు పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

రెబ్బెన: రెబ్బెన మండలంలోని పాసిగాం, జక్కులపల్లె రెవెన్యూ గ్రామాల్లో బుధవారం ఇంటింటికి పట్టాదారు సర్వే ప్రారంభమైంది. ఈ సందర్భంగా తహసీల్దార్ బి.రమేష్‌గౌడ్ పట్టాదారు పాసు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్వోలు ఇంటింటికి వచ్చి పట్టాదారు సర్వే నిర్వహిస్తారన్నారు. పట్టాదారు పాసు పుస్తకంలో ఎంత భూమి ఉంది..? మోకా మీద ఎంత ఉందోనని, పుస్తకంలో తప్పులున్న వీఆర్వోల దృష్టికి తీసుకువస్తే సవరిస్తామన్నారు. గ్రామంలో భూములు ఉండి, ఇతర ప్రాంతాల్లో ఉన్న పట్టాదారులు వచ్చి వీఆర్వోలకు పట్టాదారు పాసు పుస్తకం వివరాలు చెప్పాల్సి ఉంటుందన్నారు. ఈ రెండు గ్రామాల్లో మరో రెండు రోజుల పాటు ఇంటింటా సర్వే కొనసాగుతుందని ప్రజలు వీఆర్వోలకు సహకరించాలని కోరారు.

సిర్పూర్(యు): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపడుతున్న రైతుల భూముల పునః సర్వే సిర్పూర్(యు) మండలంలో తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూముల పునఃసర్వే చేపట్టే ముందు గ్రామంలో రైతులకు గ్రామసభలు నిర్వహించి వారికి అవగాహన కల్పిస్తామన్నారు. బుధవారం రాఘపూర్ గ్రామంలో రైతులకు గ్రామసభ నిర్వహించి సర్వే ప్రారంభించామన్నారు. ఈ నెల 16 నుంచి డిసెంబర్ 30వ తేదీ వరకు రైతుకు సంబంధించిన అన్ని వివరాలు సేకరించడంతో పాటు, భూములు సర్వే చేస్తామన్నారు. పట్టా పాసుపుస్తకాలలో ఏవైనా తప్పొప్పులు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేయాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ రామారావు, సర్పంచి ఓంప్రకాష్, ఆర్ఐ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ ఉమాదేవి, వీఆర్వోలు అశోక్, దిలీప్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సవ్వాతిలో ఇంటింటా సర్వేలో పాల్గొన్న తహసీల్దార్ మల్లికార్జున్, రెవెన్యూ సిబ్బంది



జక్కులపల్లెలో పట్టాదారు పాసు పుస్తకాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ బి.రమేష్‌గౌడ్



గేటు ధర్నా నిర్వహిస్తున్న ఈయూ నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్(ఈయూ) ఆధ్వర్యంలో గేటు ధర్నా నిర్వహించారు. బుధవారం మధ్నాహ్న భోజన సమయంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టీసీ కార్మికులు డిపో గేటు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈయూ డివిజన్ వర్కింగ్ అధ్యక్షుడు దినకర్ మాట్లాడుతూ డిపోలో నెలకొన్న స్థానిక సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రోజువారీగా పెంచిన కిలోమీటర్లను తగ్గించాలని, తగ్గించిన ఓటీని పెంచాలని, స్పెషల్ ఆఫ్‌ను యథావిధిగా కొనసాగించాలని, మహిళా కండక్టర్లపై పక్షపాతం మానుకోవాలని డిమాండు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లే షిర్డీ, గుంటూరు రూట్లలో మస్టర్లు పెంచాలని, ఈయూ సంఘం నాయకులపై కక్ష సాధింపు మానుకోవాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఇజాజ్ హుసేన్, కోశాధికారి లక్ష్మణ్, నాయకులు ప్రభాకర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు హార్ధిక శుభాకాంక్షలు



విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గాను 15 ఆగస్టు రోజున జిల్లా కలెక్టర్ మరియు శాసన మండలి ఛైర్మన్ గారి చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన శ్రీ మహ్మద్ లతీఫ్ గారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

శ్రీ మహ్మద్ లతీఫ్ గారు
Principal
TSWRS, రెబ్బెన

భార్య: నఫీస్ ఫాతీమ
కొడుకు: మహ్మద్ అతీఖ్
కూతురు: నీలోఫర్ అఫ్రీన్
అల్లుడు: ఇమ్రాన్‌ఖాన్
కోడలు: జవేరియా ఖానం

అవార్డు గ్రహీతకు హార్దిక శుభాకాంక్షలు



విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గాను 15 ఆగస్టు రోజున జిల్లా కలెక్టర్ మరియు శాసన మండలి ఛైర్మన్ గారి చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన శ్రీ జె.గుణవంతరావు గారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

శ్రీ జె.గుణవంతరావు గారు
కార్యనిర్వాహక ఇంజనీర్, IB Division, ఆసిఫాబాద్

జిల్లా నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
ఐ.బి. డివిజన్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా



రాస్తారోకో చేస్తున్న వారితో మాట్లాడుతున్న పోలీసులు

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు నిరసనగా రాస్తారోకో

కెరమెరి, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు నిరసనగా బుధవారం డా. బీఆర్ అంబేడ్కర్ కమిటీ ఆధ్వర్యంలో కెరమెరి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే ఎస్సీ వర్గీకరణ బిల్లుతో ప్రభుత్వం రాజకీయం చేస్తోందని విమర్శించారు. ఉన్నత పదవులు, రాజకీయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మాదిగ కులస్థులు అధికంగా లబ్ధి పొందడం జరుగుతుందని ఆరోపించారు. ఎస్సీ బిల్లు వర్గీకరణ నిరసనగా త్వరలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రెండు వైపుల వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు వారికి సర్ది చెప్పి నిరసనను విరమింపజేశారు. కార్యక్రమంలో ఆత్మారాం, రాంసుందర్, వసంత్ పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

పేపర్ ప్లేట్స్, టీకప్స్, గ్లాస్ మీ ఇంటివద్దనే తయారు చేస్తూ అదనంగా సంపాదించండి. మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌పోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్స్. పల్లవి పేపర్ ప్లేట్స్. 81795 38429.

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 95810 56713.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, సెల్: 99593 98108 (నో ఛార్జెస్).

COMPUTERS

HARDWARE

ఇప్పుడు కంప్యూటర్ స్వంతం చేసుకోవడం చాలాసులభం. అత్యంత తక్కువ & హైదరాబాద్ ధరలకే కంప్యూటర్స్, ల్యాప్‌టాప్స్ & కంప్యూటర్ ఆక్సిస్సొరీస్. (న్యూ & కంపెనీ రేఫర్బిషెడ్). 5999/- నుండే కంప్యూటర్లు 8999/-నుండే ల్యాప్‌టాప్లు. కంప్యూటర్ & ప్రింటర్ సర్వీస్ నందు 15 సం.ల అనుభవం. డాక్టర్ కంప్యూటర్స్, గంగారెడ్డి X రోడ్స్, మంచిర్యాల, 95055 56600.

COMPUTER EDUCATION

Limra Inforsys Computer Education 50% Off Tally GST, PGDCA, DTP, Multimedia, C,C++, Etc., Netaji Chowk, ADB. ✆: 9533850123.

MULTIMEDIA

ARENA యానిమేషన్‌లో విద్యార్థిగా చేరండి. ఉద్యోగంతో వెళ్ళండి! 10th/ ఇంటర్/ డిగ్రీ (P/F) అయిన వారికి శుభవార్త! గత 20 సం॥లుగా 20 దేశాలలోని 5 లక్షలకుపైగా విద్యార్థులకు నిరుద్యోగులకు "మల్టీమీడియా యానిమేషన్ & సినీగ్రాఫిక్స్ (VFX)" కోర్సులో శిక్షణనిచ్చి దేశవిదేశీ సంస్థలలో & సినీ పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తున్న ఎకైక సంస్థ. అరీనా యానిమేషన్- ఇప్పుడు మన కరీంనగర్ బ్రాంచి వార్షికోత్సవం సందర్భంగా మొదటి 10 అడ్మిషన్లకు 50% వరకు ఫీజు రాయితీ (లేదా) ఫ్రీ Laptop# సెల్: 99513 77744.

MARRIAGE SERVICES

వైశ్య పెళ్ళి సంబంధాలు
వైశ్య వధూవరుల 8వ పరిచయ వేదిక 27-08-2017 డాక్టర్స్, ఇంజనీర్స్, వ్యాపారస్తులకు, ఎలాంటి కమీషన్ లేకుండా ఒకే రిజిస్ట్రేషన్ ఫీజుతో ప్రతి నెల చివరి ఆదివారం 10 వేదికలు
సుమంగళి సేవా సంస్థ
నిజామాబాద్, సెల్: 9246913222

HEALTH CARE

రేపే కార్డియాలజిస్ట్ డాక్టర్ విజిట్
డా॥ భావనాధర్.పి.
MBBS (OSM), MD. Gen. Med (NIMS)
DM. Cardiology (OSM)
Consultant Interventional Cardiologist
Maxcure Hospital, Karimnagar
Gold Medalist in General Medicine (NIMS)
చిన్నపిల్లల గుండె సంబంధిత వ్యాధులు కూడా చూడబడును.
హిరణ్య హార్ట్‌కేర్
కార్డియాక్ క్లినిక్ & డయాగ్నోస్టిక్
గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన
ఐ.బి. ఎదురుగా, మంచిర్యాల
సెల్: 9704548586
93938 01283
08736-258485

REAL ESTATE

LEASE / RENT

హైటెక్‌సిటీ మంచిర్యాలలో అన్ని వసతులతో (2 ACs, Fridge, Geyser etc) గల ఇల్లు (2 BHK) లీజుకు/ కిరాయికి/ సేల్స్‌కు ఇవ్వబడును. లీజు: Rs. 7,00,000/- Fixed. రెంట్: 10,000/- Fixed. Sale: Rs. 26 Lacks Fixed. Cont: 95733 71480.

JOBS

B.R.N Multi Group of Marketing Wanted Sales Executives & Receptionist (Female) Contact: 90003 83123, 80742 02055.

Hydలోని ప్రముఖ లి॥కం॥లకై హెల్పర్స్, ప్యాకర్స్, క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కా॥ జీ: 13-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ సంప్ర: 9515871636

ఫీజులేదు: Hydలోని ప్రముఖ లిమిటెడ్ కంపనీలకై హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ సూ॥వై॥ కా॥ జీ. 13-18 వేలు రూం+మీల్స్ ఫ్రీ చదువు లేకున్న స్పాట్‌జాయినింగ్ ✆ 7997193070.

నూతన ఆర్యవైశ్య సత్రం, బాసర్ నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ & రూంబాయ్ కావలెను. అర్హత: 10th - Degree, Cont: 9849059327.

మంచిర్యాలలోని ప్రముఖ కంటి అసుపత్రిలో పనిచేయుటకు (M/F) కాంపౌండర్స్ కావలెను. Male కాంపౌండర్స్‌కి ప్రాధాన్యత. సెల్: 99598 23411, 98668 53205.

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. జీతం: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

మనజిల్లాలోని లిమిటెడ్ కంపెనీలకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ I.T.I. వారు కావలెను. జీతం: 16 వేలు O.T. కలదు. రూము+ భోజనం ఫ్రీ. సంప్రదించండి. సెల్: 9618961130.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

SHARA గ్రూప్ అఫ్ కంపనీకి క్రొత్త జిల్లాలో పర్మినెంట్ ఉద్యోగాలు. నో ఫీజు, ఫ్రీ రూం. అ: 10th, ఇంటర్, వ: 18 to 26 సం॥లోపు, స్త్రీ/పు సంప్ర॥ MNCL, D.No: 19-2-70. 86863 32214, 99495 27558.

మంచిర్యాలలోని ప్రముఖ హాస్పిటల్ యందు కాంపౌండర్స్, ఆయాలు, డిజిటల్ X Ray టెక్నీషియన్స్ కావలెను. సంప్రదించండి. Cell: 99517 53852.

MARKETING / SALES

ఆదిలాబాద్ & పరిసర ప్రాంతాలలో సిగరెట్ సేల్స్‌మెన్‌గా పనిచేయుటకు ఉత్సహవంతులు కావలెను. కనీస జీతం నెలకు 10,000/-. ★ ఆ పైన సంపాదన సంప్ర. డబ్లు. డి. ✆: 9949455550, సూపర్‌వైజర్: 9849885118.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 175/- Only
Colour Rs. 205/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Adilabad:
99590 97634
99496 14363
80084 99968
80085 13430

"మా పాప పుట్టిన రోజు - మరపురాని పండుగరోజు"
మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను ఈనాడులో ఇవ్వండి
ఈనాడు
B/W ప్రకటన కేవలం రూ. 500 మాత్రమే
ఈనాడులో కలర్ ప్రకటన
రూ.700 మాత్రమే
TIMINGS: 10AM to 6 PM
Cont: 99590 97634
99496 14363, 80084 99968
GST 5% Applicable 80085 13430
Size: 3x5



ఆరోగ్య రక్షణకు ఎంఆర్ టీకా

నేటి నుంచి జిల్లాలో టీకా కార్యక్రమం ప్రారంభం
ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే :

బాలబాలికల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచి మీజిల్స్(తట్టు), రూబెల్ల వైరస్‌ల నుంచి ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ప్రభుత్వం ఎంఆర్ టీకాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17(నేటి నుంచి) నుంచి దీనిని 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసు గల వారికి ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో బాలలకు టీకాలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దీనిపై బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాలనాధికారి చంపాలాల్ సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు డీఈఓ, జిల్లా సంక్షేమ అధికారిణి పాల్గొన్నారు. జిల్లాలో ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు జయప్రదం చేయాలని సూచించారు. ఎంఆర్ టీకా ప్రాధాన్యం, జిల్లాలో లక్ష్యం.. ఏర్పాట్లపై కథనం..

మీజిల్స్ రూబెల్లా అంటే..?

మీజిల్స్(తట్టు), రూబెల్లా అనేవి ప్రాణాంతకమైన వైరస్‌లు. ఈ వ్యాధి సోకిన వారు తుమ్మడం, దగ్గడంతో వచ్చే తుంపరల ద్వారా మరొకరికి సంక్రమిస్తుంది. తట్టు సోకిన వారికి శరీరంలో 1-2 వారాల్లో లక్షణాలు బయటపడతాయి. జలుబు, దగ్గు, జ్వరం, ఎర్ర దద్దుర్లు, కళ్లు ఎరుపుగా మారడం వంటి మార్పులు కనిపిస్తాయి. తరువాత ముఖం, మెడ, ఛాతీపై వ్యాపించి అనంతరం శరీరంలోని అన్ని భాగాలకు విస్తరిస్తుంది. దీనిని నిర్లక్ష్యం చేస్తే రెండో దశలో నిమోనియా, అతిసారం వంటివి వచ్చి మరణానికి దారి తీస్తాయి. రూబెల్లా వైరస్‌తో మరణించే అవకాశాలు తక్కువగా ఉన్నా.. గర్భిణులకు సోకినపుడు అబార్షన్, మృత శిశువు జన్మించే అవకాశం ఉంటుంది. జన్మించిన శిశువులోనూ ఆరోగ్య సమస్యలు, అవయవ లోపాలు, అంధత్వం, గుండె సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఈ ప్రాణాంతక వ్యాధులకు చికిత్స లేదు. దీని నివారణకు ఏకైక మార్గం మీజిల్స్ రూబెల్లా(ఎంఆర్) టీకా. ఈ టీకాను మొదటి విడతలో తమిళనాడు, గోవా, కర్ణాటక, కేరళ పలు రాష్ట్రాల్లో కేంద్రం బాలలకు ఇచ్చేలా చర్యలు చేపట్టింది. రెండో విడతలో తెలుగు రాష్ట్రాలతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో కూడా ఇచ్చేందుకు సన్నద్ధం అవుతోంది.

జిల్లాలో లక్ష్యం 1.67 లక్షలు..

ఎంఆర్ టీకాను 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు బాల బాలికలకు ఇవ్వాల్సి ఉంటుంది. ఇందుకు జిల్లాలో ఈ వయసు గలవారు 1,67,450 మంది ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వివరాలు సేకరించింది. వీరందరికి అయిదు వారాల్లో ఈ టీకా



వేసేలా ఏర్పాట్లు చేసింది. జిల్లాలోని 18 పీహెచ్‌సీలు, రెండు పట్టణ పీహెచ్‌సీలు, 107 ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని 172 మంది ఏఎన్‌ఎంలు బాలలకు ఈ టీకాలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన 1155 పాఠశాలలు, 973 అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలతో పాటు బయట ఉన్న ఈ వయసు గల వారికి కూడా టీకాలు వేసేలా ఏర్పాట్లు చేశారు. మొదటి రెండు వారాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు వేస్తారు. తరువాత రెండు వారాలు రోజువారిగా టీకాలిచ్చే అంగన్‌వాడీ కేంద్రాల్లో, చివరి వారంలో మిగిలిన వారిని గుర్తించి లక్ష్యం పూర్తి చేస్తారు. ఒక్కో ఏఎన్‌ఎం పాఠశాలలు/అంగన్‌వాడీ కేంద్రాల్లో రోజుకు 200 మందికి, బయటి ప్రాంతాల్లో అయితే రోజుకు 150 మంది పిల్లలకు టీకాలు వేసేలా బాధ్యతలు అప్పగించారు.

అన్ని పీహెచ్‌సీలకు పంపిణీ..

జిల్లాలో ఇప్పటికి 50 శాతం మేరకు ఎంఆర్ టీకాలు వచ్చాయి. వీటిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అధికారులు అన్ని పీహెచ్‌సీలకు పంపిణీ చేశారు. మిగితావి కూడా త్వరలోనే వస్తాయని అధికారులు తెలిపారు. ఈ టీకాలను గురువారం నుంచి ఏఎన్‌ఎంలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు వేస్తారు. ప్రతి పీహెచ్‌సీలో నెల రోజుల పాటు రోజువారీగా కూడా వేస్తారు. టీకాలను కుడి చేయి కండరం పైన చర్మం కింద ఇస్తారు. ఒక్కొక్కరికి 0.5 ఎంఎల్ డోస్ ఇవ్వాలి. సమస్యలు తలెత్తకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ రెండు డివిజన్‌లలో ప్రభుత్వ, ప్రైవేటు పిల్లల వైద్యులు, ఎండీ. ఫిజీషియన్‌లు ఉండేలా రెండు ఏఈఎఫ్ఐ బృందాలను ఏర్పాటు చేశారు. అవసర సమయంలో సేవల వినియోగానికి 108, 104, అమ్మ ఒడి అంబులెన్స్‌లను సిద్ధం చేశారు.

తల్లిదండ్రులు ముందుకు రావాలి..

జిల్లాలో 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసు లోపు పిల్లల తల్లిదండ్రులు ఈ టీకాలను వేయించేలా ముందుకు రావాలి. బాలల ఆరోగ్య రక్షణలో ముఖ్యపాత్ర పోషించే టీకాల విషయంలో తత్సారం చేయరాదు. సూచించిన సమయంలో తమ పిల్లలకు టీకాలు వేశారా? లేదా అన్నది గమనించి.. వేయించేలా చూడాలి. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏఎన్‌ఎంలు అందుబాటులో ఉండి టీకాలు వేస్తారు. అవకాశం సద్వినియోగం చేసుకొని పిల్లల ఆరోగ్యానికి భరోసా కల్పించాలి.

ఇలాంటి వారికి వేయించరాదు..

వివిధ రుగ్మతలతో ఆసుపత్రుల్లో చేరిన చిన్నారులు, గతంలో ఈ టీకాలతో తీవ్రమైన అలర్జీ, ప్రతి చర్యకు గురైన వారు, అధిక జ్వరం, ఇతర తీవ్రమైన వ్యాధులున్న వారు ఈ టీకాలు తీసుకోరాదు.

అన్ని ఏర్పాట్లు చేశాం

- సీతారాం, జిల్లా టీకా వ్యాధుల నివారణ అధికారి, ఎంఆర్ టీకా ఇన్‌ఛార్జి



బాలల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం కొత్తగా ఎంఆర్ టీకాను ప్రవేశపెట్టింది. జిల్లాలో 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు బాల బాలికలకు ఈ టీకాను వేయించాలి. జిల్లాలో 1,67,450 మంది పిల్లలకు ఈ టీకా వేసేలా లక్ష్యం నిర్దేశించాం. వైద్య ఆరోగ్య శాఖతో పాటు విద్యా, ఐసీడీఎస్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి పలు సార్లు అవగాహన కల్పించాం. గురువారం నుంచి అయిదు వారాల పాటు జిల్లాలో టీకాల కార్యక్రమం కొనసాగుతుంది. ఇందుకు 172 మంది ఏఎన్‌ఎంలు టీకాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికి జిల్లాకు అవసరమైన వాటిలో 50 శాతం టీకాలు వచ్చాయి. వాటిని అన్ని పీహెచ్‌సీలకు పంపిణీ చేశాం. పట్టణంలోని జడ్పీ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలల్లో కార్యక్రమాన్ని ప్రారంభించేలా ఏర్పాట్లు చేశాం. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ టీకాలను వేయించేలా ముందుకు రావాలి.

ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: పాలనాధికారి చంపాలాల్

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే : మీజిల్స్(తట్టు) రూబెల్లా టీకా కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా పాలనాధికారి చంపాలాల్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నుంచి ఎంఆర్ టీకా కార్యక్రమం మొదలవుతోందన్నారు. పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం ఇచ్చే ఈ టీకాలను జిల్లాలోని 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు వారందికి ఇచ్చేలా చూడాలన్నారు. మొదటి విడతలో తమళనాడు, గోవా, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో 3.5 కోట్ల మంది పిల్లలకు విజయవంతంగా టీకాలు వేశామన్నారు. జిల్లాలోనూ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 25 వరకు లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు, బయట ఉన్న పిల్లలకు ఈ టీకాలు ఇచ్చేలా చూడాలన్నారు. జిల్లా వైద్యాధికారి సుబ్బరాయుడు మాట్లాడుతూ జిల్లాలో 1,67,450 మంది పిల్లలకు ఎంఆర్ టీకాలు ఇచ్చే లక్ష్యం నిర్దేశించామన్నారు. గురువారం ఉదయం పట్టణంలోని జడ్పీ బాలికలు/ బాలుర ఉన్నత పాఠశాలలో టీకా కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. టీకా వేశాక 30 నిమిషాల పాటు పిల్లలను పర్యవేక్షించాలన్నారు. చిన్నపాటి దురద, పొక్కడం, ఎర్రబడటం అయితే ఏఎన్‌ఎంల వద్ద ఉండే ఏఈఎఫ్ఐ కిట్స్‌తో నివారించవచ్చన్నారు. ముందస్తు జాగ్రత్తలుగా జిల్లాలో రెండు డివిజన్‌లలో ప్రత్యేక బృందాలను నియమించామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకా వేయించేలా దృష్టి సారించాలన్నారు. సమావేశంలో డీసీహెచ్ఎస్ విద్యాసాగర్, డిప్యూటీ డీఎంహెచ్ఓలు సీతారాం, సునీల్‌రావు, డిప్యూటీ డీఈఎంఓ సుబ్రమణ్యం, డీఈఓ రఫీక్, జిల్లా సంక్షేమ అధికారిణి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లపై డీఎంహెచ్ఓతో మాట్లాడుతున్న పాలనాధికారి చంపాలాల్

కిరాణా దుకాణంలో చోరీ

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే : కిరాణా దుకాణంలో చోరి జరిగిన సంఘటన ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకొంది. ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అంతర్రాష్ట్ర రహదారికి పక్కన గల సీకే నాయుడు కిరాణా దుకాణం యజమాని చిన్నప్ప నాయుడు మంగళవారం రాత్రి దుకాణం మూసే సమయంలో రూ.10 వేల నగదును కౌంటర్‌లో ఉంచి తాళాలు వేసుకొని ఇంటికి వెళ్లాడు. రోజు మాదిరిగానే బుధవారం ఉదయం 6 గంటలకు దుకాణం తెరవడానికి వచ్చాడు. కానీ షట్టర్ కొంత పైకి లేచి ఉండడం గమనించి చోరి జరిగి ఉండవచ్చన్న అనుమానం రావడంతో పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చోరీకి సంబంధించిన వివరాలను యజమానిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నారు. అటు ఆసరాలో పేరులేక అభయహస్తం రాక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కలల పథకం.. నిధులు పరిమితం



ఐకేపీ కార్యాలయంలో వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

జిల్లాలో 6885 మందికి మంజూరు...

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 2014-15 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6885 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందాయి. అర్హులైన వారికి రూ.82 లక్షలు మే 2017లో విద్యార్థుల ఖాతాల్లో జమ చేశారు. ప్రస్తుతం 2015-16 సంవత్సరానికి సంబంధించిన నమోదు ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ జిల్లాలో 5501 దరఖాస్తులు నమోదయ్యాయి. 2015-16లో 9వ తరగతిలో ఉన్నవారు ఇప్పుడు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఉండగా పదో తరగతిలో ఉన్నవారు ఇంటర్ పూర్తిచేశారు. అప్పట్లో ఇంటర్‌లో ఉన్నవారు డిగ్రీలో చేరారు. అయినప్పటికి నమోదు దశలోనే ఉండటం గమనార్హం.

ఉపకారం అందేదిలా...

స్వశక్తి సంఘాల మహిళల కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా అభయ హస్తం పథకాన్ని ప్రారంభించింది. ఇందులో సభ్యులైన మహిళలకు 60 ఏళ్లు దాటితే పింఛనుతో పాటు వారి పిల్లల చదువులకు ఉపకార వేతనాలు వస్తాయి. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్, తత్సమాన ఐటీఐ కోర్సుల్లో చేరిన వారందరికి ఏటా రూ.1200 చొప్పున ఉపకార వేతనాలు అందజేస్తారు. ఈ పథకం కింద ఆమ్‌ఆద్మీ బీమా యోజన, అభయ హస్తం, ఎస్సీ, ఎస్టీ జనశ్రీ బీమా పథకాల్లో ఉన్న మహిళల పిల్లలకు ఉపకార వేతనాలు అందించాల్సి ఉంది.

ఉపకార వేతనాలు హుళక్కేనా...?

2016-17 సంవత్సరానికి సంబంధించిన మార్గదర్శకాలు ఇంకా విడుదల కాలేదు. ఈ పథకం రద్దు అయ్యిందని అనుకునేందుకు వీలులేదు. ఎందుకంటే దీనికి సంబంధించి మహిళలకు అభయ హస్తం పింఛన్లు వస్తున్నాయి. సహజ మరణమైతే రూ.30 వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.75 వేలు చొప్పున ప్రమాద బీమా అందేది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం బీమా పథకం పునరుద్ధరణకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు జారీ కాలేదు. దీంతో పింఛనుదారులు, విద్యార్థులు అయోమయంలో ఉన్నారు. జిలాల్లో 5501 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారు. వీరికి సుమారు రూ.66 లక్షలు అందించాల్సి ఉంది.

పింఛనుకు ఎదురుచూపులే..

జిల్లాలో 1218 మంది పింఛను లబ్ధిదారులు ఉన్నారు. వీరికి సెప్టెంబర్ మాసం వరకు 9 నెలల పింఛను డబ్బులను వారి ఖాతాల్లో జమచేశారు. కాని అక్టోబర్ మాసం నుంచి నేటి వరకు పింఛను డబ్బులు అందక అవస్థలు పడుతున్నారు. అభయ హస్తం సభ్యత్వం ఉండి 65 సంవత్సరాలు నిండిన వృద్ధులను ఆసరాకు మళ్లించారు. కాని వారు ప్రతి సంవత్సరం కట్టిన రూ.385 తిరిగి చెల్లించాలి. కాని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించడం లేదు. ఆమ్‌ఆద్మీ, జనశ్రీ యోజన బీమా పథకాలను రద్దు చేసింది. అభయ హస్తంలో ఉన్న మహిళ సంఘాల సభ్యులు ప్రమాదవశాత్తు, సహజ మరణానికి బీమా వచ్చేది. ప్రస్తుతం 67 మంది మరణించినా నేటికీ వారికి డబ్బులు అందలేదు. తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరణ చర్యలు చేపట్టకపోవడంతో ఈ బీమా పథకాలు, ఉపకార వేతనాలు అందుతాయో లేదోనని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

దరఖాస్తు చేసినా ఉపకార వేతనం అందలేదు

- సాయి శ్రుతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం, ఆసిఫాబాద్



నేను ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. ఉపకార వేతనం కోసం దరఖాస్తు చేసుకున్నా. ఇంత వరకు అందలేదు. నాన్న మొండయ్య రోజువారీగా పనులు చేస్తూ చదివిస్తున్నారు. ఉపకార వేతనం మంజూరు అయితే నా చదువులకు ఆర్థిక తోడ్పాటు అందుతుంది.

ఉపకార వేతనం త్వరగా అందేలా చూడాలి

- మణికంఠ, ఇంటర్ ప్రథమ సంవత్సరం జన్కాపూర్



విద్యార్థులకు ఆసరాగా నిలుస్తున్న ఉపకార వేతనాలు త్వరగా అందించేలా చూడాలి. నాన్న శంకరయ్య రోజువారీ కూలి చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ నన్ను చదివిస్తున్నారు. అమ్మ లక్ష్మి అభయ హస్తం సభ్యురాలు కావడంతో ఉపకార వేతనానికి దరఖాస్తు చేసుకున్నా. త్వరగా అందించేలా చర్యలు తీసుకుని కష్టాలు తీర్చాలి.

బడ్జెట్ విడుదల కాగానే ఖాతాల్లోకి జమ చేస్తాం

- శంకర్, డీఆర్‌డీవో పీడీ, కుమురం భీం ఆసిఫాబాద్



బడ్జెట్ విడుదల కాగానే లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు నేరుగా జమ అవుతాయి. తరువాతి సంవత్సరాలకు సంబంధించి కూడా పునరుద్ధరణ జరుగుతుంది. ఇప్పటికే 80 శాతం నమోదు ప్రక్రియ పూర్తయ్యింది. పింఛన్ లబ్ధిదారులకు నవంబర్ వరకు పింఛన్లు అందించాం. ఒకటి రెండు తప్పిదాల వల్ల ఖాతాల్లో జమకాలేదు. అవి కూడా త్వరలోనే లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటాం. అర్హులైన వారు 2015-16 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు చేసుకోవాలి.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పట్లో అయ్యేట్టు లేదు..!

రూ.కోటి చొప్పున నిధులను మంజూరు చేసింది. జిల్లా రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ఆయా నియోజకవర్గాల్లోని రెవెన్యూ అధికారులు ఈ భవనాల కోసం స్థలాల కేటాయింపు, సాంకేతిక సమస్య కారణంగా తీవ్ర జాప్యం జరిగింది. ఇటివలే రెండు నియోజకవర్గ కేంద్రాల్లో ఈ పనులు ఇటీవలే ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ధేశించిన ప్రకారం దసరా పండగలోపు నిర్మాణాలు పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

శాసనసభ సమావేశాల సమయంలోనే ఎమ్మెల్యే రాజధానిలో ఉండాలని, మిగిలిన సమయాల్లో నియోజకవర్గంలోనే ఉండాలన్నది ప్రభుత్వం ఆదేశం. దీని ప్రకారం ఎమ్మెల్యే నివాస, కార్యాలయం నిర్మాణం కోసం రూ.కోటి చొప్పున కేటాయించగా ఒక్కో భవనం రెండు అంతస్థులుగా నిర్మాణాలు చేపట్టనున్నారు. మొదటి అంతస్థులో ఎమ్మెల్యేల కార్యాలయం, రెండో అంతస్థులో నివాసముండేలా అన్ని హంగులతో నిర్మాణాలు చేపడుతున్నారు.

సిర్పూరు పురోగతి

సిర్పూరు నియోజకవర్గంలోని పారిశ్రామిక కేంద్రమైన కాగజ్‌నగర్‌లోని ఆర్‌ఆర్‌ఓ కాలనీలోని ప్రభుత్వ స్థలంలో గత జూన్ 16వ తేదీన సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఫిల్లర్ల నిర్మాణాలు పూర్తి కాగా, మొదటి అంతస్తు పైకప్పు వరకు పనులు సాగుతున్నాయి. అయితే ఈ భవన నిర్మాణం కోసం రూ.కోటి మంజూరు కాగా, అధికారులు మాత్రం రూ.1.45 కోట్లు అంచనాల వ్యయంతో నిర్మాణం పనులు ప్రారంభించారు. ప్రస్తుతం రూ.కోటి మంజూరు కాగా, మరో రూ.45 లక్షలు మంజూరు కావాల్సి ఉంది. వచ్చే డిసెంబరు, 2018 జనవరి వరకు నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ర.భ శాఖ డీఈ కిశోర్‌కుమార్ తెలిపారు.

ఆసిఫాబాద్‌లో ఆలస్యం

జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారి సమీపంలో ఈ భవనం నిర్మాణం పనులు సాగుతున్నాయి. అయితే స్థలం కేటాయింపు, సాంకేతికపరమైన సమస్య కారణంగా ఈ భవనం పనులు ప్రారంభించడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఇటీవలే ఈ పనులు ప్రారంభించగా, పునాదులకే పరిమితమైంది. ఈ భవనాన్ని రూ.కోటి అంచనాలతోనే పూర్తి చేసేందుకు అధికారులు ప్రణాళికను రూపొందించారు. భూమి కేటాయింపు, తదితరాల కారణంగా భవనం నిర్మాణ పనుల పూర్తి మరింత జాప్యం జరిగే అవకాశం ఉంది.



ఈ చిత్రం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ఎమ్మెల్యే కార్యాలయం, నివాస గృహ భవనం. స్థల సేకరణ, సాంకేతిక సమస్యలతో ఇంకా పిల్లర్ల దశలోనే ఉండిపోయింది. ఈ ఏడాది నిర్మాణం పూర్తయ్యేలా లేదు.

సత్వరమే నిర్మాణాల పూర్తికి చర్యలు

- వెంకటరమణ, ఈఈ, ర.భ శాఖ, ఆసిఫాబాద్

జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లోని ఎమ్మెల్యేల కార్యాలయాలు, భవనాల నిర్మాణాలు స్థల కేటాయింపు, సాంకేతికపరమైన సమస్య కారణంగానే కొంత జాప్యం జరిగింది. కాగజ్‌నగర్ భవనం నిర్మాణం పురోగతిలో ఉంది. ఆసిఫాబాద్ కొంత ఆలస్యంగా జరుగుతోంది. ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోపు పూర్తి సాధ్యం కాక పోయినప్పటికీ వచ్చే డిసెంబరు, జనవరి వరకు ఈ భవనాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం.



ఆబ్కారీశాఖకు అధికారులేరి?

(మొదటిపేజీ తరువాయి)

పేరుఉన్న ఉమ్మడి ఆదిలాబాద్‌లో పనిచేయడానికి ఇష్టపడకపోవడానికి ఆశించిన స్థాయిలో ఆదాయం ఉండకపోవటం, నగరానికి దూరంగా ఉండటమే ప్రధానకారణమని చెబుతున్నారు. చెన్నూరుకు బదిలీ అయిన వి.చంద్రమోహన్ ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉండటంతో ఆయన ఇక్కడికి రాకుండా ఉండేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఉమ్మడి జిల్లాలోని మద్యం దుకాణాలు, ఆదాయం వివరాలు

జిల్లా	వైన్స్	బార్లు	ఆదాయం (రూ.కోట్లలో) ఏప్రిల్2015-మార్చి2016	ఆదాయం (రూ.కోట్లలో) ఏప్రిల్2016-మార్చి2017
ఆదిలాబాద్	27	12	158.73	188.53
నిర్మల్	36	03	167.59	194.52
ఆసిఫాబాద్	26	02	129.56	153.23
మంచిర్యాల	69	06	259.30	291.74
మొత్తం	**158**	**23**	**715.19**	**828.03**

అక్రమ దందాలపై పర్యవేక్షణ కరవు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలువైపులా మహారాష్ట్రతో పాటు రైల్వేమార్గం ఉంది. దేశీదారు మద్యంతో పాటు గంజాయి రవాణా జిల్లాలో యథేచ్ఛగా సాగుతోంది. మహారాష్ట్రతో పాటు మహబూబాబాద్, మహబూబ్‌నగర్ ప్రాంతాల నుంచి ఉమ్మడి జిల్లాకు ఎక్కువగా గంజాయి సరఫరా సాగుతోంది. గడ్చిరోలి, చంద్రాపూర్ జిల్లాల్లో మద్యపాన నిషేధం ఉండటంతో ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల నుంచి ఆయా ప్రాంతాలకు మద్యం సరఫరా నడుస్తోంది. ఈ అక్రమ రవాణాపై ఆబ్కారీ శాఖ అధికారులు నిఘా ఉంచి వాటికి అడ్డుకట్ట వేయాల్సి ఉంది. దీనికి తోడు కొంతకాలంగా గుడుంబా నివారణ దిశగా వెళ్తున్న జిల్లాలో అధికారుల పర్యవేక్షణ లేకపోవటం వల్ల క్షేత్రస్థాయిలో మళ్లీ నాటుసారా విజృంభిస్తుందోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

ఉమ్మడిజిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రమేశ్‌రాజ్

ఉమ్మడి జిల్లాలోని నాలుగు కీలకపోస్టులైన సూపరింటిండెంట్ ఖాళీలుగా ఉండటం బాధాకరమైన విషయమే. మంచిర్యాల, ఆదిలాబాద్ సూపరింటిండెంట్ పోస్టుల విషయమై ఇప్పటికే ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లాం. నిర్మల్ అధికారి దీర్ఘకాలిక సెలవు ఈనెల 28తో పూర్తవుతుందని, ఆసిఫాబాద్‌కు అధికారిని నియమించాలని అధికారులను కోరాం. ప్రస్తుతం ఖాళీలుగా ఉన్న పోస్టులలో ఇతరుల అధికారులకు అదనపు బాధ్యతలు అందించాం. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటాం.



మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏరియా జీఎం కె.రవిశంకర్

విద్యార్థి స్థాయి నుంచి పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

రెబ్బెన, న్యూస్‌టుడే : విద్యార్థులు చిన్నప్పటి నుంచి పోటీతత్వాన్ని అలవర్చుకున్నప్పుడే అనుకున్న లక్ష్యాలను ఛేదించగల్గుతారని బెల్లంపల్లి ఏరియా జీఎం కె.రవిశంకర్ అన్నారు. బుధవారం గోలేటిలోని సింగరేణి పాఠశాలలో వివిధ మండలాల పాఠశాల విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై పోటీలు నిర్వహించారు. అనంతరం ఉపన్యాస, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉపన్యాస పోటీల్లో ప్రథమ బహుమతిని జి.సవిత(విద్యా భారతి పాఠశాల), ద్వితీయ వి.రాకేష్(సింగరేణి పాఠశాల), తృతీయ బి.తిరుపతి(గంగాపూర్ పాఠశాల), వ్యాసరచన పోటీల్లో ప్రథమ వి.రాకేష్(సింగరేణి పాఠశాల), ద్వితీయ డి.పూర్ణిమ(విద్యాభారతి పాఠశాల), తృతీయ ఎ.ప్రియాంక(సాయి విద్యాలయం), చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ జె.చందన(సింగరేణి పాఠశాల), ద్వితీయ ఎల్.అంజనేయప్రసాద్(గంగాపూర్ పాఠశాల), తృతీయ స్థానాన్ని హర్షవర్ధన్(సాయి విద్యాలయం) గెలుచుకున్నారు. వీరికి గురువారం ఎమ్మెల్యే, జిల్లా పాలనాధికారి చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నారు.



ఆకాశం ఓ అవకాశం



- భావితరాల శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు
- నిర్మల్‌లోని టీఎస్‌డబ్ల్యూఆర్‌డీలో ప్రత్యేక కార్యక్రమం

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే:

విద్యార్థులను భావితరాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఇస్రో ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అంతరిక్షంపై వారికి అవగాహన కల్పించి వారిలో జిజ్ఞాసను పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాల రూపకల్పన కోసం ప్రణాళికలను రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలల్లో, పాఠశాలల్లో అంతరిక్షంపై అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రత్యేక కథనం.

హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఇస్రో)కు చెందిన శాస్త్రవేత్తలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీలో విద్యార్థినులకు అంతరిక్షంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారు. ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు హారీఫ్ బాబా సాహెబ్, అమీనా, లక్ష్మణ్‌లు బృందం సభ్యులు నిర్మల్ జిల్లా కేంద్రంలోని కళాశాలకు సోమవారం వచ్చారు. ఇక్కడి విద్యార్థినులకు ఉపగ్రహాల పనితీరు, అవి పంపించే ఛాయాచిత్రాలు, జీపీఎస్ విధానం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం వాడే జీపీఎస్ విధానం అమెరికాకు చెందిందని, ఇస్రో ఏడు శాటిలైట్ల సహాయంతో భారతదేశమే ప్రత్యేకంగా జీపీఎస్ విధానాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తోందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఏడో శాటిలైట్‌ను మరికొద్ది రోజుల్లో అంతరిక్షంలోకి పంపించి సొంతంగా జీపీఎస్‌ను దేశం రూపొందించనుందని వారు తెలిపారు.



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు...

పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, వారిలో శాస్త్రీయ అవగాహన కల్పించాలనే సామాజిక బాధ్యతతో ఇస్రో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విద్యార్థులకు అంతరిక్షంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు జీడిమెట్లలోని నేష్నల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌ను అవుట్‌రిచ్ క్యాంపస్‌గా తీర్చిదిద్ది విద్యార్థులకు పూర్తిగా శిక్షణను ఇచ్చేందుకు 300 సంగణకాలను ఏర్పాటు చేసినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖలో చదివే విద్యార్థులను భావితరాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం ఇస్రో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా విద్యార్థినులకు దృశ్యశ్రవణ పద్ధతిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి వారిలో అంతరిక్ష జిజ్ఞాసను పెంపొందించారు.



హాజరైన విద్యార్థినులు

విద్యార్థులకు ఎంతో మేలు



దశరథ పోశెట్టి, ప్రిన్సిపల్

ఇస్రో నిర్వహిస్తున్న అవగాహన తరగతులతో విద్యార్థులకు ఎంతో మేలు కలుగనుంది. సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రాష్ట్ర వ్యాప్తంగా 30 డిగ్రీ కళాశాలలను తీసుకొచ్చారు. ఇక్కడి విద్యార్థినులకు ఇస్రో లాంటి వాటితో పాటు ఫైనల్ ఈయర్ విద్యార్థులకు వివిధ శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వారి భవిష్యత్తు బంగారు మయం చేసేందుకు పాటుపడుతున్నారు.

నూతన విషయాలు తెలుసుకున్నాం



శైలజ, బీఎస్సీ (బీజెడ్‌సీ) ద్వితీయ సంవత్సరం విద్యార్థిని

ఇస్రో శాస్త్రవేత్తలు చెప్పిన విషయాలు చాలా నూతనంగా ఉన్నాయి. అంతరిక్షం, ఉపగ్రహాల పనితీరు, జీపీఎస్ వంటి విషయాలను దృశ్యశ్రవణ పద్ధతిలో వివరించారు. చాలా బాగుంది. త్రీడీ రూపంలో మాకు ఇక్కడి నుంచే హైదరాబాద్ ప్రాంతం మొత్తం చూపించారు. నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం మాకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడంలో ఇలాంటి అవగాహన తరగతులు మాలాంటి విద్యార్థినులకు ఎంతో మేలు చేస్తుంది.

భావితరాల శాస్త్రవేత్తలుగా రూపుదిద్దేందుకై



హారీఫ్ బాబా సాహెబ్, శాస్త్రవేత్త

విద్యార్థులకు అంతరిక్షంపై పూర్తి స్థాయి పట్టు సాధించి వారిని భావితరాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఇస్రో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా మేము ఇక్కడి విద్యార్థినులకు అవగాహన కల్పించేందుకు వచ్చాం. వారు ఎంతో బాగా నేర్చుకున్నారు. వారు పలు సందేహాలు అడిగి తెలుసుకున్నారు. వారిలో జిజ్ఞాస పెంచడమే మా ప్రధాన లక్ష్యం.

సామాజిక బాధ్యతగా...



అమీనా, శాస్త్రవేత్త

విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించేందు కోసం ఒక సామాజిక బాధ్యతగా ఇస్రో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విద్యార్థులకు అంతరిక్షంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే కాకుండా వారిలో ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు ఇస్రో తీసుకుంది. మేము చెప్పిన విషయాలను వారు తెలుసుకోవడమే కాకుండా వచ్చిన సందేహాలను అడిగితే మేమే చాలా సంతోషపడ్డాం.

సొంతంగా జీపీఎస్ రూపొందిచడంలో...



లక్ష్మణ్, శాస్త్రవేత్త

ప్రస్తుతం మనం వాడుతున్న జీపీఎస్ విధానం అమెరికాది. అయితే భారతదేశమే సొంతంగా జీపీఎస్ విధానాన్ని తయారు చేయడంలో ప్రస్తుతం ఇస్రో కృషి చేస్తోంది. ఏడు శాటిలైట్ల సహాయంతో జీపీఎస్‌ను రూపాంతరం చెందిస్తోంది. మరికొద్ది రోజుల్లోనే అది అందుబాటులోకి రానుంది. నూతన జీపీఎస్ విధానానికి ప్రధాన మంత్రి నావిక్ అని పేరును పెట్టారు.

సహజం శ్రేయస్కరం.. పర్యావరణ హితం

- ఆలోచిస్తే ఎన్నో ప్రత్యామ్నాయాలు
- మేము సైతం అంటున్న పర్యావరణ పరిరక్షకులు

తాండూరు, న్యూస్‌టుడే

చెట్లను ప్రేమిస్తాం.. నీటిని సంరక్షిస్తాం..తోటి జీవరాశులను ఆరాధిస్తాం.. మనందరిని ఓపికతో మోసే భూమాతను పూజిస్తాం.. ప్రతిరోజు ఇన్ని మంచి అలవాట్లతో మెదిలే మనం దేవుడి పండగ పేరుతో వీటన్నింటికీ కీడు చేద్దామా.. ఒక్కసారి ఆలోచించండి.. హంగులు, ఆర్భాటాల మాటున నేల తల్లిని కలుషితం చేస్తున్నాం.. జీవరాశులకు హాని చేస్తున్నాం.. చివరకు మనకు మనమే పర్యావరణాన్ని నాశనం చేసుకుంటున్నాం.. వినాయక నవరాత్రుల్లో రసాయనాలు వినియోగించి తయారు చేసిన విగ్రహాలను వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేస్తూ ప్రకృతిని దూరం చేసుకుంటున్నాం.. 21 రకాల ఆకులు, పిండి వంటలు, రుచికరమైన సహజమైన ప్రసాదాలతో వినాయకుడిని పూజిస్తూ కేవలం విగ్రహం విషయంలోనే మనం ఎందుకిలా చేస్తున్నామని ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. కాస్త ఆలోచిస్తే ఎన్నో ఉపాయాలు, మరెన్నో అద్భుత ఆలోచనలు.. ఓవైపు పర్యావరణాన్ని కాపాడుతూనే, ప్రకృతికి మేలు చేస్తూనే విభిన్నమైన విగ్రహాలను తయారు చేసుకోవచ్చు.. మట్టి విగ్రహాలే కాకుండా మరెన్నో రకరకాల విగ్రహాలను తయారు చేసుకుని పూజించవచ్చు.. ఈసారి వినాయక చవితి ఈనెల 25న వస్తోంది. అంటే ఇంకా దాదాపుగా 9 రోజుల గడువుంది. ఇప్పుడిప్పుడే గ్రామాల్లో చవితి ఏర్పాట్లకు సన్నద్ధమవుతున్నారు. విగ్రహాలను కూడా ముందస్తుగా రిజర్వ్ చేసుకుంటున్నారు.. ఈతరుణంలోనే ఒక్కసారి ఆలోచించి పర్యావరణ పరిరక్షణకు చేయిచేయి కలుపుదాం.. ఒకరి నుంచి ఒకరు.. ఒకరిని చూసి ఒకరు.. ఎలాగైతేనేం.. మట్టి గణపతి కోసం గట్టి ప్రతినతో ముందడుగు వేద్దాం..



మట్టి ప్రతిమలే శ్రేయస్కరం..

వినాయక నవరాత్రుల్లో గానీ, దుర్గా నవరాత్రుల్లో గానీ మట్టి ప్రతిమలే శ్రేయస్కరమని మన పురాణాలు, చెబుతున్నాయి. పంచభూతాత్మక స్వరూపుడైన వినాయకుడిని పంచభూతాల్లో ఒకటైన నేలతల్లి నుంచి తీసిన సహజమైన మట్టితో తయారు చేసి నీళ్లలో నిమజ్జనం చేయడమే ప్రీతిపాత్రమని పండితులు చెబుతున్నారు. నవరాత్రులు ఆద్యంతం సహజత్వం,ప్రకృతితోమమేకమై ఉంటాయి. పత్రి, పిండివంటలు, బెల్లంతో చేసిన ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పిస్తారు. ఇలా వినాయక పూజలో ఆకు దొప్పలు, పూలు, పత్రి, కాయలు.. ఇలా అన్నీ ప్రకృతి ఇచ్చిన సహజమైన వస్తువులనే ఉపయోగిస్తాం. విగ్రహాల విషయంలో మాత్రం ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌ను వినియోగిస్తున్నాం. ఈ విషయంలో మార్పు వస్తే పర్యావరణానికి జరిగే పెద్ద ముప్పును తప్పించినవారమవుతాం. చాలా ప్రాంతాల్లో పర్యావరణహితమైన మట్టి ప్రతిమలు, సహజమైన గింజలు, వస్తువులు, వెదురుతో చేసిన అద్భుతమైన ప్రతిమలను విభిన్నమైన రూపాల్లో తయారు చేసి వినియోగిస్తున్న వారూ ఉన్నారు. పర్యావరణ పరిరక్షణకు మేము సైతమంటూ ముందు తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.



కిష్టంపేట కన్యకాపరమేశ్వరి ఆలయంలో మట్టి విగ్రహం (గతేడాది చిత్రం)

మార్పు తెస్తున్న పర్యావరణ ప్రేమికులు..

జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ పర్యావరణ ప్రేమికులు ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ (పీఓపీ) ప్రతిమలను వినియోగించవద్దంటూ ఐదారేళ్లుగా విస్తృత ప్రచారం చేస్తూ తమ వంతుగా మార్పునకు కృషి చేస్తున్నారు. పలు సంస్థలు, వ్యక్తులు, యువజన సంఘాలు ఈపాత్రను పోషిస్తున్నాయి. మంచిర్యాల పట్టణంలో పర్యావరణ మిత్ర పేరుతో ఉపాధ్యాయుడు గుండేటి యోగేశ్వర్ ఏటా పీఓపీ, ప్లాస్టిక్ వల్ల అనర్థాలను వివరిస్తూ మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్నారు. బెల్లంపల్లి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏటా మట్టి విగ్రహాలను చేసి పంపిణీ చేయడమే కాకుండా ఇన్‌ఛార్జి గజెల్లి మోహన్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమలపై అవగాహన పెంచుతున్నారు. అభినవ సంస్థ (తాండూర్) అధ్యక్షుడు సంతోష్‌కుమార్ ఏటా మండలంలోని పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి మట్టి ప్రతిమల పంపిణీ చేపడుతున్నారు. జైభారత్ సంస్థ ఇటీవల పండగకు 15రోజుల ముందు నుంచే మట్టి ప్రతిమలపై కరపత్రాలను పంచారు. కాగజ్‌నగర్ పట్టణంతో పాటు మండలంలోని ఈస్‌గాం గ్రామంలో మట్టి విగ్రహాల తయారీతో కొన్ని కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి.



మంచిర్యాలలో తయారు చేసిన మట్టి విగ్రహాలను పరిశీలిస్తున్న అప్పటి ఆర్డీవో (పాత చిత్రం)



తాండూరులో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న అభినవ సంస్థ అధ్యక్షుడు సంతోష్

ఆలోచనల్లో వైవిధ్యం.. ఆకర్షణీయ విగ్రహాలు

వినాయకుడి ప్రతిమల తయారీకి మట్టి శ్రేయస్కరం.. పైగా నీటిలో ఒక్కరోజులోనే కరిగిపోతుంది. అనేకమందికి మట్టి విగ్రహాలంటే ఆసక్తి ఉండదు. ఎందుకంటే అవి అందంగా ఉండవనే భ్రమ. అయితే ఆలోచన ఉండాలి కానీ.. పర్యావరణానికి నష్టం వాటిల్లకుండా రకరకాల అందమైన విగ్రహాలను తయారు చేయవచ్చని నిరూపిస్తున్నారు కాగజ్‌నగర్ ద్వారకానగర్ యువకులు. 15ఏళ్లుగా సహజమైన వస్తువులతో విగ్రహాలు తయారు చేస్తూ నవరాత్రుల్లో పూజిస్తున్నారు. ద్వారకానగర్ యువజన గణేష్ మండలి వారు గతేడాది వెదురుతో చేసిన బుట్టలను వినియోగించి భారీ వినాయక ప్రతిమను చేశారు. పూర్తిగా వెదురుతోనే చేసిన ఈప్రతిమతో పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. పైగా ఈవిగ్రహం భక్తులను విశేషంగా ఆకర్షించింది. 2015లో వీరు ప్రమిదలతో వినాయకుడిని తయారు చేసుకున్నారు. ద్వారకానగర్‌లోనే యువక మండలి వారు కూడా 2016లో భిన్నంగా పల్లిగింజలతో వినాయకుడిని తయారు చేస్తున్నారు.. గతంలో కాగజ్‌నగర్‌లో సహజమైన వస్తువులను వినియోగించి వినాయకులను తయారు చేసి పూజించారు.



ఈస్‌గాంలో మట్టితో తయారు చేస్తున్న విగ్రహాలు



కాగజ్‌నగర్ ద్వారకానగర్‌లో 2016లో నవరాత్రులకు వెదురు బుట్టల విగ్రహం

ముప్పును ముందే గుర్తించారు.. ఆదర్శంగా నిలిచారు..

తాండూరు మండల కేంద్రంలోని సిద్ధివినాయక గణేష్ మండలి యువకులు గత ఐదేళ్లుగా మట్టి ప్రతిమలే పూజిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరంతా కూడా యువకులే అయినప్పటికీ పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అంటూ ఏటా మట్టి ప్రతిమలే తెస్తున్నారు. గత సంవత్సరం వరకు కూడా చంద్రపూర్ వెళ్లి తెచ్చేవారు. గత సంవత్సరం నుంచి వీరు కాగజ్‌నగర్ నుంచి ప్రతిమలు తెస్తామని తెలిపారు. ఏటా భిన్నమైన ఆకారంలోని విగ్రహాన్ని తయారు చేయించి ఇక్కడ ప్రతిష్ఠిస్తున్నారు. ఈసారి కూడా కాగజ్‌నగర్‌లో 5 అడుగుల మట్టి ప్రతిమనే తెస్తున్నట్టు ఈగణేష్ మండలి ప్రతినిధి మహేష్ తెలిపాడు.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వినియోగించకూడదనే ఆలోచనతోనే తాము మట్టి ప్రతిమలు తెస్తున్నట్టు ఆయన తెలిపాడు.. తాండూరు మండలం కిష్టంపేటలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోనూ గత రెండేళ్లుగా మట్టి ప్రతిమలనే నవరాత్రుల్లో పూజిస్తున్నారు. నిమజ్జనం చేసిన రెండో రోజే ప్రతిమ పూర్తిగా నీటిలో కరిగిపోతుందని ఇక్కడి ప్రతినిధి సంతోష్ కుమార్ తెలిపాడు.



మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న తాండూరు సిద్ధివినాయక గణేష్ మండలి యువకులు

పీఓపీతో ముప్పు



గుండేటి యోగేశ్వర్, రాష్ట్ర పర్యావరణ విద్య శిక్షకుడు

వినాయకుడి విగ్రహాలు, పూజా, ప్రసాద సామగ్రిలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్, ప్లాస్టిక్‌లను ఉపయోగించకూడదు. పండగలోని పరమార్థం పర్యావరణ పరిరక్షణే అన్న విషయాన్ని గుర్తించాలి. కృత్రిమ రసాయనాలు, రంగులతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది. ఇవి నీటిలో కరగకుండా నీటిని కలుషితం చేస్తాయి. కాల్షియం సల్ఫేట్(జిప్సం), ఫెర్రిక్ ఆక్సైడ్, కోబాల్ట్ ఆక్సైడ్, క్రోమియం, వంటి రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు నీటిలోని జలచరాలకు హాని చేస్తాయి. భూమిలోని సారం కూడా తగ్గిపోతుంది. మట్టి ప్రతిమలను వినియోగిస్తే ఇలాంటి నష్టాలుండవు. మట్టి ప్రతిమలే కాకుండా ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ (పీఓపీ)కు ప్రత్యామ్నాయంగా ఎన్నో రకాల విగ్రహాలను తయారు చేసుకోవచ్చు. నవరాత్రుల్లో పూజకు, ప్రసాదాలకు కూడా ఆకు దొప్పలు, విస్తర్లు, వెదురు బుట్టలు, కాగితపు కప్పులు, వరి గడ్డి వాడాలి. ప్లాస్టిక్‌ను పూర్తిగా దూరం చేయాలి. ఈవిషయంలో మనతోపాటు మన ఇరుగుపొరుగు వారిని కూడా చైతన్యులను చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది. ఈసారి నుంచే ఈ మార్పు అందరిలో రావాలి.

సింగరేణిలో 'యువ'కేతనం

- తండ్రి కార్మికుడు.. కొడుకు అధికారి
- స్వశక్తితో అడుగులు
- వారసత్వంతో సంబంధం లేకుండా ఉద్యోగాల సాధన



శ్రీరాంపూర్ (గ్రామీణం), న్యూస్‌టుడే

బొగ్గు గనుల్లో పని చేయడానికి భయపడే రోజులు ఒకప్పుడు ఉండేవి. విధుల్లో భాగంగా భూగర్భంలోకి వెళ్లిన తర్వాత ప్రాణాలతో బయటకు వస్తామా.. రామా.. తెలియని పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆధునిక యంత్రాల వినియోగం, గనుల్లో రక్షణపై శ్రద్ధ పెరగడంతో సింగరేణిలో పనిచేసేందుకు చాలా మంది ముందుకొస్తున్నారు. సింగరేణిలోనే పనిచేస్తున్న తమ తండ్రి, తాత పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా చూస్తున్నా.. వారు ఏమాత్రం భయపడటం లేదు. మరోవైపు తనలా కార్మికుడిగా కాకుండా ఉన్నత స్థానంలో తమ కుమారులను పనిచేయాలని తండ్రులు కోరుకోవడం సహజం. దీన్ని నిజం చేశారు కొందరు. తండ్రి సూచన మేరకు మంచి చదువులు చదివి వారసత్వంతో సంబంధం లేకుండా ఉన్నతస్థాయి ఉద్యోగాలు సాధించారు. సింగరేణిలో పని చేస్తున్న 'తండ్రీ కొడుకులు', వారు పొందుతున్న అనుభూతిపై 'న్యూస్‌టుడే' కథనం

నాలుగు తరాల వారసులు ఒక్కో మెట్టు ఎక్కుతూ..



ఎండీ జలాలుద్దీన్, మోహినుద్దీన్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ-3 గనిలో అండర్‌మేనేజర్‌గా పనిచేస్తున్న ఎండీ జలాలుద్దీన్ కుటుంబంలో వరుసగా నాలుగు తరాల నుంచి వారసులు సింగరేణిలో పనిచేస్తున్నారు. జలాలుద్దీన్ తండ్రి ఎండీ మోహినుద్దీన్ 1985లో సింగరేణిలో చేరి ప్రస్తుతం శ్రీరాంపూర్ ఉపరితల గనిలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. మోహినుద్దీన్ తండ్రి ఎండీ గౌస్ సింగరేణిలో కార్యాలయ సూపరింటెండెంట్‌గా 1997లో ఉద్యోగ విరమణ పొందారు. ఎండీ గౌస్ తండ్రి ఎండీ ఇసాక్ ఎక్సుప్లోనేషన్ విభాగం ఇన్చార్జిగా ఉద్యోగంలో చేరి 1963లో జూనియర్ ఇంజినీర్‌గా ఉద్యోగ విరమణ పొందారు. ఇలా జలాలుద్దీన్ వంశంలో నాలుగు తరాల నుంచి ఉద్యోగాలు చేస్తూ సంస్థ ప్రగతికి తోడ్పడుతున్నారు. 2011లో బీటెక్‌లో మైనింగ్ డిప్లొమా పూర్తిచేసిన జలాలుద్దీన్ రెండేళ్లపాటు రాజస్థాన్‌లోని వేదాంత మైనింగ్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు. 2013లో సింగరేణిలో జేఎంఈటీగా ఉద్యోగం సాధించి ప్రస్తుతం ఎస్సార్పీ-3, 3ఏ గనిలో అండర్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. జలాలుద్దీన్ తండ్రి మోహినుద్దీన్ 1997లో బెల్లంపల్లి గ్రూపు నుంచి ఉత్తమ కార్మికుడిగా, 2005లో ఆర్జీ-1 మేడిపల్లి ఓసీపీ నుంచి ఉత్తమ సింగరేణియన్‌గా ఎంపికయ్యారు. శ్రీరాంపూర్‌లో నివాసముంటున్న జలాలుద్దీన్, అయన తండ్రీ మోహినుద్దీన్ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ కంపెనీకి సేవ చేస్తుండటంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తాత.. తండ్రి.. కొడుకు ఇక్కడే..



మట్టపర్తి రాజేష్, శ్రీనివాస్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5 గనిలో సంక్షేమాధికారిగా పనిచేస్తున్న మట్టపర్తి రాజేష్ కుటుంబసభ్యులకు సింగరేణితో ఎంతో అనుబంధం ఉంది. రాజేష్ తండ్రి మట్టపర్తి శ్రీనివాస్ 1992లో చేరి ప్రస్తుతం మణుగూరులో ఈపీ ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీనివాస్ తండ్రి మట్టపర్తి సూర్యనారాయణ కార్పెంటర్‌గా పని చేసి 1999లో ఉద్యోగ విరమణ పొందారు. 2008-10లో ఎంబీఏ(హెచ్ ఆర్) పూర్తిచేసిన రాజేష్ యాహూ, క్విక్కర్ కంపెనీల్లో మూడున్నర ఏళ్ల పాటు ఉద్యోగం చేశారు. తనలాగే తన కుమారుడు ఉద్యోగం సాధించి కంపెనీకి సేవ చేయాలని తండ్రి శ్రీనివాస్ భావించడంతో రాజేష్ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు మానేశారు. తర్వాత రాజేష్ 2016లో మేనేజ్‌మెంట్ ట్రైనీ పర్సనల్ అధికారిగా ఉద్యోగం సాధించి ఇటీవలే ఈ3 గ్రేడ్ పర్సనల్ అధికారిగా పదోన్నతి పొందారు. రాజేష్ కుటుంబ సభ్యులే కాకుండా అతని బంధువుల్లో సుమారు 15 మంది సింగరేణిలో ఉద్యోగాలు చేస్తున్నారు. తండ్రితోపాటు తాను ఒకే సంస్థలో ఉద్యోగాలు చేస్తుండటంతో ప్రతిరోజు కంపెనీ విషయాలే చర్చించుకుంటామని రాజేష్ తెలిపారు. విధుల్లో ఏవైనా ఆటంకాలు వస్తే ఒక్కరికొక్కరం సూచనలు, సలహాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం..



రొడ్డ రాజేష్, మల్లయ్య

ఏరియాలోని ఆర్కే-5 గనిలో అండర్ మేనేజర్‌గా పనిచేస్తున్న రొడ్డ రాజేష్ తన తొలిప్రయత్నంలోనే సింగరేణి ఉద్యోగం సాధించారు. కొత్తగూడెంకు చెందిన రొడ్డ మల్లయ్య-రేణుక దంపతులకు ఇద్దరు కుమారులు. వారిలో పెద్ద కుమారుడు రాజేష్ బీటెక్ (మైనింగ్) 2016లో పూర్తిచేశారు. రాజేష్ తాత రొడ్డ లింగయ్య సింగరేణిలో పనిచేసి అనారోగ్యరీత్యా ఆ ఉద్యోగాన్ని తన కుమారుడు మల్లయ్యకు వారసత్వ ఉద్యోగంగా ఇచ్చారు. దీంతో 1985లో ఉద్యోగంలో చేరిన రొడ్డ మల్లయ్య ప్రస్తుతం కొత్తగూడెంలోని వీకే-7 గనిలో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్నారు. తండ్రి బాటలోనే అతని కుమారుడు రాజేష్ బీటెక్ పూర్తిచేసిన తర్వాత సింగరేణిలో జీఎంఈ (గ్రాడ్యుయేట్ మైనింగ్ ఇంజినీర్)గా 2016లో ఉద్యోగం సాధించారు. సీసీసీ నస్పూర్ కాలనీలోని జీటీ వసతి గృహంలో ఉంటున్న రాజేష్ తండ్రితోపాటు తాను సింగరేణిలో విధులు నిర్వహించడంపట్ల సంతోషంగా ఉన్నారు.

తండ్రి ప్రోత్సాహంతో..



గుండేటి అనిష్, లక్ష్మయ్య

ఆర్కే-న్యూటెక్ గని జీఎంఈ గుండేటి అనిష్ తన తండ్రి లక్ష్మయ్య ప్రోత్సాహంతో సింగరేణిలో చేరారు. భూపాలపల్లికి చెందిన గుండేటి లక్ష్మయ్య-సునిత దంపతుల ఇద్దరు కుమారుల్లో మొదటి సంతానం అనిష్. లక్ష్మయ్య భూపాలపల్లిలోని కేటీకే-6 ఇంక్లైన్‌లో సీనియర్ మైనింగ్ సర్దార్‌గా పనిచేస్తున్నారు. 2014లో జేఎన్‌టీయూలో బీటెక్ నాలుగో సంవత్సరంలో ఉండగానే అనిష్‌కు క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ప్రోగ్రెసివ్ డిజిటల్ మీడియా(పీడీఎం)లో ఉద్యోగం వచ్చింది. ఆ కంపెనీలో పనిచేయడం ఇష్టంలేని తండ్రి లక్ష్మయ్య.. కుమారుడిని సింగరేణిలో ఉద్యోగం సాధించాలని సూచించారు. 2016లో సింగరేణిలో చేరిన అనిష్ ప్రస్తుతం ఆర్కే-న్యూటెక్ గనిలో జీఎంఈగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంస్థలో పనిచేస్తే మంచి గుర్తింపు వస్తుందని తన తండ్రి ఎప్పుడూ చెబుతుండేవారని, అతని కోరిక మేరకే తాను ఇందులో చేరినట్లు అనిష్ తెలిపారు. సీనియర్ ఉద్యోగిగా తన తండ్రి ఇచ్చే సలహాలు విధి నిర్వహణలో తనకు ఎప్పుడూ ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

నాన్న కోరికతో ఉన్నతోద్యోగం

శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ-1 గనిలో అండర్ మేనేజర్‌గా పనిచేస్తున్న పెద్దపాటి అభిషేక్ తన తండ్రి పెద్దపాటి పుల్లాచారి స్ఫూర్తితో సింగరేణిలో ఉద్యోగం సాధించారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన పెద్దపాటి పుల్లాచారి-శోభారాణి దంపతుల కొడుకు అభిషేక్, కూతురు అభినయ ఉన్నారు. పుల్లాచారి ప్రస్తుతం కొత్తగూడెంలోని సింగరేణి సెంట్రల్ వర్కుషాపులో ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైనింగ్ కళాశాలలో 2014లో బీటెక్(మైనింగ్) పూర్తిచేసిన అభిషేక్ రెండేళ్లపాటు రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగం చేశారు. సింగరేణిలో ఉద్యోగం సాధించాలని మొదటి నుంచి అభిషేక్‌కు అతని తండ్రి సూచించడంతో ఆయన కోరిక మేరకు 2016లో సింగరేణిలో ఉద్యోగం సాధించారు. ఏడాదికే ఈ2 గ్రేడ్ నుంచి ఈ3 గ్రేడ్‌కు పదోన్నతి పొందిన అభిషేక్ ప్రస్తుతం ఎస్సార్పీ-3 గనిలో అండర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. సీసీసీ నస్పూర్ కాలనీలోని జీటీ హాస్టల్‌లో ఉంటున్న తాను సింగరేణిలో ఉద్యోగం సాధించడంతో తన తండ్రి ఎంతో సంతోషిస్తున్నారని అభిషేక్ తెలిపారు. తామిద్దరం ఒకే సంస్థలో పనిచేయడం తమకు కొత్త అనుభూతిని ఇస్తుందని ఆయన అన్నారు.



తల్లిదండ్రులతో అభిషేక్

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



కార్మికుల సంక్షేమంపై యాజమాన్యం నిర్లక్ష్యం

హెచ్చెమ్మెస్ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం రమేష్

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి స్థలాల్లో సొంత ఇళ్లు ఏర్పాటుచేసుకొని నివాసముంటున్న కార్మికుల సంక్షేమం విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హెచ్చెమ్మెస్ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం రమేష్ అన్నారు. బుధవారం ఆయనిక్కడ మాట్లాడుతూ శ్రీరాంపూర్‌లో గత 35 ఏళ్లుగా కార్మికులు, కార్మికేతరులు నివాసాలు ఏర్పాటుచేసుకొని జీవిస్తున్నారని, వారి ఇంటి స్థలాలకు పట్టాలివ్వాలన్నారు. కంపెనీ స్థలాల్లో నివాసముంటున్న వారి నుంచి యాజమాన్యం ఇంటి పన్ను వసూలుచేస్తూ ఆ నిధులను ఇతర ఖర్చులకు వినియోగించడం అన్యాయమన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం వినియోగించే సీఆర్ఎస్ నిధులను ఇతర ప్రాంతాలకు కేటాయించి ఆ నిధులను దుర్వినియోగం చేయొద్దని ఆయన సూచించారు. కాలనీల్లో డ్రైనేజీ, రహదారుల నిర్మాణం, విద్యుత్తు దీపాల ఏర్పాటు తదితర సంక్షేమ కార్యక్రమాలను యాజమాన్యం తక్షణమే చేపట్టాలన్నారు. ఏరియాలోని కాలనీలన్నింటికీ గోదావరి తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 17, 18 తేదీల్లో హెచ్చెమ్మెస్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలో 'గడప గడపకు హెచ్చెమ్మెస్' కార్యక్రమాన్ని నిర్వహించి కార్మికుల సమస్యలను తెలుసుకుంటామని ఆయన తెలిపారు. 20న సాయంత్రం 4 గంటలకు ఆర్కే-8 డిస్పెన్సరీ పక్కన ఉన్న మైదానంలో ఈ సమస్యలపై సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏరియాలోని కార్మికులు కార్మికేతరులు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో హెచ్చెమ్మెస్ నాయకులు వినయ్‌కుమార్, గుండు రాజు, ఇనుముల తిరుపతి, ఎర్ర లచ్చన్న, తిప్పని మల్లయ్య, నూనేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

బెల్లంపల్లి ఏరియా జీఎం కె.రవిశంకర్

రెబ్బెన, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే అనారోగ్య సమస్యలు తలెత్తవని బెల్లంపల్లి ఏరియా జీఎం కె. రవిశంకర్ అన్నారు. పరిశుభ్రత పక్షత్సవాల్లో భాగంగా బుధవారం గోలేటిలోని సింగరే డిస్పెన్సీరి, సింగరేణి ఉన్నత పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం రవి శంకర్, సేవా సమితి అధ్యక్షురాలు అనురాధ, ఎస్ఓటు జీఎం కొండయ్యతో పాటు అధికారులు, వైద్య సిబ్బంది. విద్యార్థులు ఆసుపత్రి పరిసర ప్రాంతాలను ఊడ్చి పరిశుభ్రం చేశారు. ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను జీఎం గొడ్డలితో నరికి తొలగించారు. పాఠశాల ఆవరణలోని చెత్తా చెదారంను తొలగించారు. పదిహేను రోజుల పాటు నిర్వహిచే ఈ కార్యక్రమంతో గోలేటిని 'స్వచ్ఛ గోలేటి' గా తీర్చిదిద్దడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే డోర్లి-1లో మేనేజర్ ఉమాకాంత్, కార్మికులతో కలిసి వర్క్‌షాపును శుభ్రం చేశారు. ముందుగా అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా డీజీఎం(పర్సనల్) జె. కిరణ్‌కుమార్, ఏజీఎం రామారావు, ప్రాజెక్టు అధికారులు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, డీవైపీఎం సుదర్శన్, రాజేశ్వర్, పర్సనల్ మేనేజర్ రామశాస్త్రి, డీజీఎం ప్రసాదరావు, ఐఈడీ అధికారి కిరణ్, తెబొగకాసం ఉపాధ్యక్షుడు సదాశివ్, ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్. తిరుపతి పాల్గొన్నారు.



ఆసుపత్రి ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న జీఎం రవిశంకర్, సేవా సమితి అధ్యక్షురాలు అనురాధ



ఆర్కే-6 గని ఆవరణలో ఏపుగా పెరిగిన పచ్చని చెట్లు

హరిత శోభితంగా ఆర్కే-6 గని

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-6 గని ఆవరణ మొత్తం పచ్చని చెట్లతో నిండుకొని హరిత క్షేత్రంగా తయారైంది. సాధారణంగా సింగరేణి ప్రాంతాల్లో కాలుష్యం ఎక్కువగా ఉంటుంది. ఉపరితల, భూగర్భ గనుల్లో కాలుష్య ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. బొగ్గు ఉత్పత్తితో కాలుష్యం అవుతున్న వాతావరణాన్ని పరిరక్షించేందుకు యాజమాన్యం తనవంతు బాధ్యతగా సింగరేణి వ్యాప్తంగా మొక్కలు నాటుతోంది. ఏరియాలోని ఆర్కే-6 గని మేనేజర్ ఎన్.సత్యనారాయణ పర్యవేక్షణలో గని అధికారులు, ఉద్యోగులు మొక్కలు నాటి గని ఆవరణ మొత్తాన్ని హరిత వనంగా తీర్చిదిద్దుతున్నారు. విధుల్లో అలసట చెందిన కార్మికులు సేద తీరేందుకు పచ్చని చెట్లు ఎంతగానో ఉపశయాన్ని కలిగిస్తున్నాయి. గురువారం ఆర్కే-6 గనిని సందర్శించినప్పుడు అక్కడి పచ్చటి వాతావరణాన్ని 'న్యూస్‌టుడే' కెమెరాలో బంధించింది.

తెబొగకాసం ఆధ్వర్యంలో డీజీఎంకు సన్మానం

రెబ్బెన, న్యూస్‌టుడే: బెల్లంపల్లి ఏరియా గోలేటి జీఎం కార్యాలయంలో డీజీఎంగా బాధ్యతలను స్వీకరించిన కిరణ్‌కుమార్‌ను తెబొగకాసం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు నల్లగొండ సదాశివ్ పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెబొగకాసం ఏరియా కార్యదర్శి డి. మంగిలాల్, నాయకులు చార్లెస్, టీపీ రాములు పాల్గొన్నారు.

ఆశ, నిరాశల మధ్య పదో వేతన చర్చలు

నేడు, రేపు రాంచీలో జేబీసీసీఐ భేటీ

బొగ్గు గని కార్మికుల పదో వేతన ఒప్పందం కోసం బొగ్గు పరిశ్రమకు చెందిన సంయుక్త సంప్రదింపుల కమిటీ (జేబీసీసీఐ-జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ద కోల్ ఇండస్ట్రీ) గురు, శుక్రవారాల్లో రాంచీలో భేటీ కానుంది. యాజమాన్యం వైఖరిలో ఇప్పటి వరకు ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో చర్చల్లోనూ పురోగతి ఉంటుందా? లేదా? అన్నది కార్మికవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆగస్టు లోపు వేతన ఒప్పందం పూర్తవుతుందని భావించిన కార్మిక సంఘాల నేతలకూ సందేహంగానే ఉంది. రాంచీ సమావేశాల సందర్భంగా వేతన ఒప్పందంపై 'న్యూస్‌టుడే' కథనం.

శ్రీరాంపూర్, న్యూస్‌టుడే: గతంలో ఎన్నడూలేని విధంగా యాజమాన్యం వేతన పెరుగుదలపై కొత్త ప్రతిపాదన చేసి, కార్మిక సంఘాలను అయోమయంలో పడేసింది. ఏడు శాతం ప్యాకేజీని ముందుకు తెచ్చి, అక్కడి నుంచి ముందుకు కదలనని చెప్పకనే చెబుతూ మెలిక పెడుతోంది. కోల్ ఇండియా వద్ద వేతన పెరుగుదలకు సంబంధించిన సొమ్ము లేదని, కేంద్రం బైబ్యాక్ విధానం ప్రకారం రూ. 55 వేల కోట్ల నిల్వలను తీసుకుందని కార్మిక సంఘాలకు వివరించింది. కార్మిక సంఘాలు ఒక్క వేతనాలనే పరిగణనలోకి తీసుకుంటే సరిపోదని, యాజమాన్యం కార్మికుల కోసం వివిధ పథకాల్లో వెచ్చిస్తున్న సొమ్మును కూడా గుర్తించాలని చెబుతోంది. ప్రధానంగా కార్మికుల పింఛను నిధికి యాజమాన్యం ఏడు శాతం సొమ్మును చెల్లించాల్సి ఉంటుందని, గ్రాట్యుటీ రూ. పది లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచితే యాజమాన్యంపై పడే భారాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ వివరిస్తోంది. మరోవైపు కార్మికులకు ఉద్యోగ విరమణానంతరం కల్పించే వైద్య సదుపాయాల పథకం కోసం ఒక్కో కార్మికుడిపై రూ.18 వేల చొప్పున చెల్లించాల్సి ఉంటుందని ఇవన్నీ కార్మికులకు ఆర్థిక ప్రయోజనం కల్పించేవి కాదా? అంటూ కార్మిక సంఘాలను ప్రశ్నిస్తోంది. ఉద్యోగ విరమణానంతర వైద్యానికి రూ.164 కోట్లు, పింఛనుకు రూ.923 కోట్లు, ఏడు శాతం వేతన పెరుగుదలతో రూ.1913 కోట్లు కలిపితే మొత్తం పెరుగుదల 10.97 శాతం అవుతుందని, కోల్ ఇండియాపై రూ.3వేల కోట్ల అదనపు భారం పడుతుందని వివరిస్తోంది.

కొత్త ప్రతిపాదనతో చేటు

యాజమాన్యం వేతన పెరుగుదలలో కేవలం మూల వేతనాన్ని, మారెడు కరవు భత్యాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుని, మిగతా అంశాలను వేర్వేరుగా చూడటం వల్ల కార్మిక వర్గానికి చేటు కలుగే ప్రమాదం నెలకొంది. ఈ కొత్త ప్రతిపాదన వల్ల యాజమాన్యం



చెప్పే ఏడు శాతం వేతన పెరుగుదల వాస్తవికంగా చూస్తే చాలా తక్కువగా ఉంటుంది. ఇప్పటి వరకు జరిగిన వేతన ఒప్పందాల్లో మూలవేతనం, వేతన ఒప్పందం అమలయ్యే ముందు రోజునాటికి ఉన్న మారెడు కరవు భత్యం, స్థిర కరవు భత్యం, హాజర్ల బోనస్‌ను కలిపి వేతన పెరుగుదలకు ప్రాతిపదికగా గుర్తిస్తాం. ఇప్పుడు స్థిర కరవు భత్యం, హాజర్ల బోనస్‌ను మినహాయించడం వల్ల టోకు పెరుగుదల తగ్గడమే కాకుండా, భవిష్యత్తులో పెరిగిన డీఏ, ఇంక్రిమెంట్ల వల్ల పెరిగే వేతనాలకు అనుగుణంగా అలవెన్సులు పెరిగే అవకాశం ఉండదు. తెలంగాణ ఇంక్రిమెంటు మాదిరిగా ఏటా స్థిరంగా ఉంటాయి. ఇది దీర్ఘకాలంలో వేతన పెరుగుదలను పూర్తిగా తగ్గిస్తుందని కార్మిక సంఘాలు భయపడుతున్నాయి.

అదృశ్య శక్తుల ఆదేశాలూ కీలకమే

కోల్ ఇండియాలో 23 శాతం వాటా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉంది. గత తొమ్మిదో వేతన ఒప్పందం సందర్భంగా కార్మిక సంఘాల ఒత్తిడి మేరకు యాజమాన్యం వేతనాలతో పాటు అలవెన్సులను ఆశించిన స్థాయిలో పెంచింది. వేతనాలను కోల్ ఇండియా యాజమాన్యం ఏకపక్షంగా పెంచిందని, బొగ్గు పరిశ్రమలో తాము వాటాదారులమన్న విషయాన్ని విస్మరించిందంటూ కోల్ ఇండియా వాటాలు కొనుగోలు చేసిన ఒక విదేశీ సంస్థ విరుచుకుపడింది. తమను సంప్రదించకుండా వేతనాలు ఎలా పెంచారని ప్రశ్నించింది. సంస్థ లాభాలను తగ్గించే విధంగా యాజమాన్యం వ్యవహరించిందని హూంకరించింది. ప్రభుత్వరంగ పరిశ్రమల్లో వేతనాలు ఎంత ఉండాలనేది కేంద్ర భారీ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలోని డిపార్టమెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ నిర్ధరిస్తోంది. కోల్ ఇండియా ఛైర్మన్ ఎవరైనా, వేతన చర్చల్లో యాజమాన్యం తరఫున ఎవరు పాల్గొన్నా, ఆ సంస్థ చేసిన సూచనలకు లోబడి ఒప్పందం చేయాల్సి ఉంటుంది. ఈనెలాఖరున కోల్ ఇండియా ఛైర్మన్ సుతీర్థ భట్టాచార్య ఉద్యోగ విరమణ చేయనున్నా, ఆయన అనుకున్న విధంగా వేతనాలు పెంచే స్వేచ్ఛ ఉండదు. 2016 డిసెంబరు నుంచి ఇప్పటి వరకు ఆరు సార్లు వేతన ఒప్పందం కోసం సమావేశాలు జరిగాయి. ఇప్పుడు ఏడోసారి జరగనున్న చర్చల్లో తొలి రోజు యాజమాన్యం అవలంబించే విధానంపైనే కార్మిక సంఘాలు దృష్టి సారించాయి. పరిస్థితిలో మార్పులు రానిపక్షంలో కార్మిక సంఘాలు ఉపసంహరించుకున్న సమ్మె అస్త్రాన్ని ప్రయోగించి, కేంద్రంపై పోరాటం చేయాలని భావిస్తున్నాయి.

అధికారుల వేతనాలతో పెరుగుదలకు అడ్డుకట్ట

గతంలో కార్మికుల వేతనాలు పెంచిన తర్వాత అధికారుల వేతనాలు పెంచేవారు. ఈసారి కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా కార్మికుల వేతన ఒప్పందానికన్నా ముందే అధికారులకు 15 శాతం వేతన పెరుగుదలను ప్రతిపాదించింది. పదేళ్ల కాలపరిమితికి అధికారులకు 15 శాతం ఇస్తున్నప్పుడు కార్మికులకు ఐదేళ్లకు ఏడు శాతం కాకుండా ఎంత పెంచుతామని యాజమాన్యం ఎదురు ప్రశ్న వేయడానికి ఆస్కారం ఏర్పడింది. అధికారులకు పెంచిన వేతనాల స్థాయిని దృష్టిలో ఉంచుకుని, కార్మిక సంఘాలు ముందుకు వెళ్లాలని యాజమాన్యం కోరే ప్రమాదం ఉందని నాయకులు భావిస్తున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జీఎం సుభాని

పరిశుభ్రత పక్షోత్సవాలపై సమావేశం

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియాలో ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్న పరిశుభ్రత పక్షోత్సవాలపై ఏరియా జీఎం సుభాని వివిధ విభాగాల అధికారులతో బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పరిశుభ్రత పక్షోత్సవాలను ఏరియాలో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రాముఖ్యాన్ని కార్మికులు, కార్మిక కుటుంబాలకు తెలిసేలా విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. శ్రీరాంపూర్‌లో రెండు రోజులపాటు జరిగే పరిశుభ్రత పక్షోత్సవాల్లో అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, విద్యార్థులు, సేవా కార్యకర్తలందరూ పాల్గొని కాలనీల పరిసరాలను పరిశుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం పీవీ సత్యనారాయణ, డీవైజీఎం(పీ) జె. చిత్తరంజన్‌కుమార్, ఏరియాలోని అన్ని గనుల మేనేజర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియా డీవైజీఎం(పీ)గా

కిరణ్ బాధ్యతల స్వీకరణ



రెబ్బెన, న్యూస్‌టుడే: బెల్లంపల్లి ఏరియాకు డీవైజీఎం(పర్సనల్)గా బదిలీపై వచ్చిన జె. కిరణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు శ్రీరాంపూర్‌లో పని చేసిన ఆయన ఇటీవల జరిగిన బదిలీల్లో బెల్లంపల్లి ఏరియాకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో సింగరేణి కంపెనీకి, ఉద్యోగులకు అన్ని విధాలుగా తనవంతు సహకారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులతో పాటు ఉన్నతాధికారులతో మంచి తత్సంబంధాలు మెరుగుపర్చుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

నేడు సింగరేణి ఆధ్వర్యంలో పండ్ల మొక్కల పంపిణీ

రెబ్బెన, న్యూస్‌టుడే: బెల్లంపల్లి ఏరియా గోలేటి క్రాసు రోడ్డులో గురువారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఏరియా అధికార ప్రతినిధి, డీజీఎం(పీ) జె. కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా పాలనాధికారి చంపాలాల్, బెల్లంపల్లి జీఏ కె. రవిశంకర్ హాజరు కానున్నారన్నారు. ఈ సందర్భంగా సింగరేణి స్థలంలో మొక్కలు నాటడంతో పాటు పండ్ల మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. ముందుగా గోలేటి టౌన్‌షిప్‌లో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమం భాగంగా పరిసరాల పరిశుభ్రత నిర్వహించి, విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి

రాష్ట్రంలో నిజాం పాలన

★ 21న చలో దిల్లీ

★ సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: సీఎం కేసీఆర్ పాలన నిజాంను తలపించేలా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తాను అధికారంలోకి వస్తే ధర్నాలు, రాస్తారోకోలు లేకుండా చేస్తానని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక తన తప్పులను వెలెత్తి చూపుతారని భయంతో హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌ను ఎత్తివేశారన్నారు. ప్రజల సమస్యలకు వేదికగా నిలుస్తున్న ధర్నా చౌక్‌ను ఎత్తివేసి రాష్ట్రంలో ఏకఛత్రాధిపత్యం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉందని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఇతర రాష్ట్ర ప్రజలకు తెలియజేసేందుకు దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 21న ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యదర్శి డి. రాజా, రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, హాజరవుతున్నారని తెలిపారు. దీనిని విజయవంతం చేయడానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి ఎస్. విలాస్, పార్టీ నాయకులు ఎస్. అరుణ్‌కుమార్, నర్సింగ్‌రావు, సట్వాజీ, షేక్ పాషా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: దళితసంఘాల ఐక్యవేదిక రౌండ్‌టేబుల్ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక టీఎన్జీఓ భవనంలో నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా పరిధిలోని దళితసంఘాల నాయకులంతా సకాలంలో పాల్గొనాలని కోరారు.

పట్టుగూళ్ల తయారీకి ఉపాధిహామీ పథకం

★ రాష్ట్ర ఉద్యానవనశాఖ కమిషనర్ వెంకటరాంరెడ్డి

భైంసా, న్యూస్‌టుడే: పట్టుపురుగుల పెంపకం-గూళ్ల తయారీకి(సెరికల్చర్) జాతీయ ఉపాధిహామీ పథకంతో అనుసంధానించి రైతులకు రాయితీ కల్పిస్తుందని రాష్ట్ర ఉద్యానవనశాఖ కమిషనర్ వెంకటరాంరెడ్డి అన్నారు. భైంసా పట్టణ శివారులో మల్బరి సాగు, పట్టుపురుగుల పెంపక కేంద్రాన్ని బుధవారం స్థానిక శాసనసభ్యుడు జి. విఠల్‌రెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భైంసా పట్టణానికి చెందిన యువరైతులు పట్టుపరిశ్రమపై దృష్టి సారించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. సాధారణ పంటల సాగుతో నష్టపోతున్న రైతులకు పండ్ల తోటల సాగు, మల్బరీ చెట్ల సాగు-పట్టుపురుగుల పెంపకం ఎంతో లాభదాయకమన్నారు. ప్రత్యేకంగా పట్టుపురుగుల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తూ మల్బరీ మొక్కల సాగు కోసం రూ. 1. 10లక్షల రాయితీ, అలాగే పట్టుపురుగుల పెంపకం గూళ్ల తయారీకి అవసరమయ్యే షెడ్ కోసం రూ. 2. లక్షల రాయితీ అందిస్తుందన్నారు. చిన్నసన్నకారు రైతులు సాగుచేయవచ్చని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సిల్క్‌కు భారీ డిమాండ్ నెలకొందని, విపణిలో పట్టుగూళ్లకు మంచి డిమాండ్ ఉందన్నారు. నాలుగు ఎకరాలతో నెలకు రూ. లక్షల వరకు ఆదాయం ఆర్జించేందుకు అవకాశాలున్నాయని పేర్కొన్నారు. అలాగే రైతులు భూగర్భజలాలు సద్వినియోగం చేసుకునేందుకు తుంపర, బిందు సేద్యానికి సూక్ష్మనీటి(మైక్రో ఇరిగేషన్) పద్ధతి కోసం ప్రభుత్వం రూ. 250 కోట్లు ప్రతి సంవత్సరానికి కేటాయిస్తుందన్నారు. దీని ద్వారా ఎస్సీ రైతులకు 95శాతం రాయితీ, బీసీలకు 75శాతం 5హెక్టార్ల వరకు, ఇతరులకు 75శాతం రాయితీ కల్పిస్తుందన్నారు. నిర్మల్ జిల్లా నుంచి మైక్రో ఇరిగేషన్‌కు రైతులు స్పందిస్తున్నారని ఇప్పటికే 4వేల మంది రైతులు మీసేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్నాని గుర్తుచేశారు. దరఖాస్తు చేసుకున్న రైతులందరికి బిందు, తుంపర పైపులు అందజేస్తామన్నారు. గతంలో ఇవి రాయితీపై పొంది చెడిపోతే 5సంవత్సరాలు పూర్తయినవారు మరోసారి దరఖాస్తు చేసుకుని పొందవచ్చన్నారు. ఉద్యాన పంటల సాగుకు ఈ విధానం చాలా ఉపయుక్తమన్నారు. ఈ ప్రాంతంలో మరగునపడిన పిప్రి ఉద్యానవనశాఖ కేంద్రాన్ని రూ. 10లక్షల నిధులతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. భైంసా డివిజన్‌లో ఉద్యానపంటల సాగు, బిందు, తుంపర పైపుల వినియోగం, పట్టుగూళ్ల తయారీపై రైతులకు ఉద్యానవనశాఖ అధికారులు అవగాహన కల్పించాలని ముథోల్ శాసనసభ్యుడు జి. విఠల్‌రెడ్డి అన్నారు. అప్పుడే రైతులు చైతన్యం పొంది సాధారణ పంటల నుంచి ప్రత్యామ్నాయం వైపు మళ్లి వ్యవసాయంలో నష్టాలను అధిగమించి అభివృద్ధి సాదిస్తారన్నారు. ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న రాయితీలు, అవకాశాలను సద్వినియోగం చేయాలన్నారు. ఈ సందర్భంగా పట్టుగూళ్ల తయారీ చేస్తున్న యువరైతులు రమాకాంత్, మహేశ్, మహేందర్‌లను ఘనంగా సన్మానించి అభినందించారు. వారిని ఇతర రైతులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉద్యానవశాఖ జిల్లా అధికారి నర్సయ్య, భైంసా డివిజన్ అధికారి వేణు, విస్తరణాధికారులు మొయిన్, సౌమ్య రైతులు పాల్గొన్నారు.



భైంసాలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉద్యానవనశాఖ కమిషనర్ వెంకటరాంరెడ్డి, పక్కన ముథోల్ శాసనసభ్యుడు జి.విఠల్‌రెడ్డి తదితరులు





పదోన్నతులతో బాధ్యతల పెంపు

★ టీఎస్ఎస్పీ పటాలం కమాండెంట్ జీవీఎస్.మూర్తి

గుడిపేట (మంచిర్యాల గ్రామీణం): పోలీసులకు పదోన్నతులు వస్తే వాటితో పాటు బాధ్యతలు మరింత పెరుగుతాయని టీఎస్ఎస్పీ 13వ పటాలం కమాండెంట్ జీవిఎస్. మూర్తి పేర్కొన్నారు. బుధవారం హాజీపూర్ మండలం గుడిపేటలోని టీఎస్ఎస్పీ పటాలంలో నిర్వహించిన పోలీసు అధికారుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ఎస్పీ 13వ పటాలానికి చెందిన 41 మంది ఏఆర్ఎస్సైలు ఒకేసారి ఆర్ఎస్సైలుగా పదోన్నతి పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పదోన్నతులు పొంది ఇతర ప్రాంతాలకు వెళ్తున్న అధికారులు సమాజంలో రోజురోజుకు జరుగుతున్న మార్పులకు అనుగుణంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు వృత్తి అనేక సవాళ్లతో కూడుకున్నందున ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని సూచించారు. వృత్తిలోని మెలకువలను ఎప్పటికప్పుడు గ్రహించి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచేలా ఉండాలని కోరారు. అంతకుముందు ఆయన ఏఆర్ఎస్సై నుంచి ఆర్ఎస్సైలుగా పదోన్నతి పొందిన 41 మంది అధికారులకు బ్యాడ్జిలను తొడిగి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పటాలం అదనపు దళాధిపతి ఎండి. తాజుద్దీన్, ఆర్ఐలు సతీష్‌కుమార్, ఆర్పీసింగ్, లెనిన్ బాబు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.




ఆర్ఎస్సైలుగా పదోన్నతి పొందిన 41 మంది అధికారులతో కమాండెంట్ జీవిఎస్ మూర్తి, తదితరులు











Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9 సెప్టెంబరు*
★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12 సెప్టెంబరు*
★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15 సెప్టెంబరు*



1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు

ఉద్యోగాలు

టీఎస్‌పీఎస్సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857
వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ. 16,400 - 49,870
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.
పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.
చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.
★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్తీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.
★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90
★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 21,230 - 63,010
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.
పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.
చివరి తేదీ: 12 సెప్టెంబరు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.
★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 31460 - 84970
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65
★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. (మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.
★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 40,270 - 93,780
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.
పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.
పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
చివరి తేదీ: 15 సెప్టెంబరు

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.
★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రైబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.
పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.
పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6
★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిక్స్
★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.
పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2
★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 17,890 - 53,950
★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.
★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.
పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.
పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
చివరి తేదీ: 15 సెప్టెంబరు
వెబ్‌సైట్: **www.tspsc.gov.in**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.
✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.
✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.
✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.
✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చైర్ - 1.
✪ జువాలజీ - 1.
✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.
✪ మ్యాథమెటిక్స్ - 1.
✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.
చివరి తేదీ: 9 సెప్టెంబరు
వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)
✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ. 2000
చివరి తేదీ: *29 ఆగస్టు*
✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీ చేయనుంది.
✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) - 1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.
వెబ్‌సైట్: **www.iimv.ac.in**

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8 × 20 men = 8 × 32 women
⇒ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2 D_2$
$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square
$= \sqrt{1024} = 32$ cm.
∴ Length of rectangle
= 2 × 32 = 64 cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
∴ Required ratio = 64 : 20 = 16 : 5

43. x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220
⇒ 5x + 20 = 220 ⇒ x = 40
Second lowest number of different set
= 2 × 40 – 37 = 43
∴ Required sum
= 42 + 43 + 44 + 45 + 46 = 220

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630
∴ Required total fare
= Rs. (2 × 420 + 4 × 630) = Rs. (840 + 2520)
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph
∴ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph
∴ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
= (14.5 – 6.6) × 1000 = Rs. 7900

54. Total monthly rent at Virar over the years
= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) × 1000
= Rs. 21900
∴ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. **I.** $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
⇒ 5x(x – 3) – 3 (x – 3) = 0
⇒ (x – 3) (5x – 3) = 0
∴ x = 3 or $\frac{3}{5}$
II. $20 y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20 y^2 - 8y - 5y + 2 = 0$
⇒ 4y (5y – 2) – 1 (5y – 2) = 0
⇒ (4y – 1) (5y – 2) = 0
∴ y = $\frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, x > y

57. **I.** $x^3 = 878 + 453 = 1331$
$\therefore x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
$\therefore y = \sqrt{121} = \pm 11$
∴ x ≥ y

58. **I.** $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
⇒ 3 + 4 = x ⇒ x = 7
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
∴ x = y

59. **I.** 9x – 4x = 54.55 + 15.45
⇒ 5x = 70 ⇒ x = 14
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
⇒ y + 155 = 169
⇒ y = 169 – 155 = 14
∴ x = y

60. **I.** $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
⇒ x (x + 6) + 5 (x + 6) = 0
⇒ (x + 5) (x + 6) = 0
∴ x = – 5 or – 6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
⇒ y(y + 4) + 3 (y + 4) = 0
⇒ (y + 3) (y + 4) = 0
∴ y = – 3 or – 4
Clearly, x < y

61. The pattern of the number series is :
7 × 2 + 6 = 20; 20 × 2 + 6 = 46
46 × 2 + 6 = 98
98 × 2 + 6 = 202
202 × 2 + 6 = 404 + 6 = 410

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 = 77$

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
203 + 99 = 302

64. (3) The pattern of the number series is :
435 – 9 × 9 = 354
354 – 9 × 8 = 282
282 – 9 × 7 = 219
219 – 9 × 6 = 165
165 – 9 × 5 = 120

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 = 734$

Calculations (66 – 70):
∴ 25% = 75
$\therefore 100\% = \frac{75}{25} \times 100 = 300$
∴ Total females = 300
Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$
Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$
Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
∴ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
∴ Required answer = 1020

72. $? = \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. $? = \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
∴ Required answer = 40

75. $? = \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
∴ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss}\%} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
∴ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
= 5 × 56 – 4 × 54 = 280 – 216 = 64

78. Let the number be x.
$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
⇒ x + 245 = 325
⇒ x = 325 – 245 = 80

79. x + 4x + 5x + 60 = 360"
⇒ 10 x = 300° ⇒ x = 30
∴ Required difference = 5x – x
= 4x = 4 × 30 = 120"

80. On dividing 1740 by 88,
the remainder = 68
∴ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

ఉద్యోగాలు

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) కింది పోస్టులను భర్తీ చేయనుంది.

- ఖాళీలు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూక్లియర్) - 1.
- జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డీ) - 1.
- డిప్యూటీ జనరల్ మేనేజర్ (కంపెనీ సెక్రటరీ) - 1.
- పర్చేజ్ మేనేజర్ - 3.
- ఈసీఐఎల్ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది. వీటిని బధిరులకు కేటాయించారు.
- సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ - 1
- అకౌంట్స్ ఆఫీసర్ - 2.
- పర్సనల్ ఆఫీసర్ - 2.
- ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- చివరి తేదీ: *31 ఆగస్టు*

వెబ్‌సైట్: **careers.ecil.co.in**

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

హాయ్! బుజ్జీ!!




మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం
– ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- push = తోయు
- మకరం = మొసలి

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!



ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.

✤ మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.

✤ అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.

✤ ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.

✤ ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.

✤ ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.

✤ ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.

✤ దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.

కథ



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

నోటు పాట్లు!

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపిరాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.


నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎందరివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

- గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!



టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

- జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి



భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

- అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోలి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

- ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

- ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

ఏది భిన్నం?







జవాబులు: చిలిపి ప్రశ్న: కలగన్నప్పుడు! ఏది భిన్నం: C జతపరచండి: 1.సి 2.డి 3.బి 4.ఎ ఎవరు నేను: Problem

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT


వంజారిగూడ గ్రామంలో ప్లాంటును ప్రారంభిస్తున్న తహసీల్దార్ బాబుసింగ్

శుద్ధజల కేంద్రం ప్రారంభం

వందనం

లింగాపూర్ (సిర్పూర్(యు)), న్యూస్‌టుడే: లింగాపూర్ మండలంలోని మామిడిపల్లి పంచాయతీ పరిధిలో గల వంజారిగూడ గ్రామంలో నీటి సమస్యతో కిడ్నీ వ్యాధి బారిన పడి మృత్యువాత పడుతున్నారని ఈనెల 6న 'ఈనాడు' జిల్లా పేజీలో ప్రచురితమైన 'గిరి బతుకుల నుదుట..మరణ శాసనం' కథనానికి స్పందించి గ్రామంలో నీటిశుద్ధ జల కేంద్రాన్ని తహసీల్దార్ బాబుసింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శుద్ధజల నీటిని తాగాలని సూచించారు. గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారికి ప్రభుత్వం తరపున ఉచితంగా చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఎస్సై తిరుపతి, సర్పంచి యెనబాయి తదితరులు ఉన్నారు.

చిమూర్ జిల్లా ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్


అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న ముఖ్యమంత్రి ఫడ్నవీస్

బలార్ష, న్యూస్‌టుడే : సుదీర్ఘ కాలంగా ఉన్న చిమూర్ ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయడానికి తాము సుముఖంగా ఉన్నామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. చంద్రపూర్ జిల్లాలోని తాలూకా కేంద్రమైన చిమూర్‌లోని వ్యాయామ కళాశాల మైదానంలో బుధవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. క్విట్ ఇండియా ఉద్యమంలో అమరులైన చిమూర్ ప్రాంత వాసుల స్తూపాలకు శ్రద్ధాంజలి అర్పించిన అనంతరం అశేష జనవాహినిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. నాడు చిమూర్ వాసుల త్యాగాలను వృథా పోనీయమని వారి స్ఫూర్తి నుంచి నేడు మహారాష్ట్రను స్వర్ణ మహారాష్ట్రగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలను ఏర్పాటు చేసే విషయంపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక సమితిని ఏర్పాటు చేశామని సమితి నివేదిక ప్రకారం చిమూర్‌ను జిల్లాగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అప్పటివరకు పరిపాలనా సౌలభ్యం కోసం చిమూర్‌లో అడిషనల్ జిల్లాధికారి కార్యాలయం, ఉపవిభాగీయ పోలీసు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటైన చిమూర్, నాగభీడ్ బల్దియాలను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ పరిసరాలలోని 7,500 హెక్టార్ల వ్యవసాయ భూమికి బిందుసేద్యం ద్వారా నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో క్విట్ ఇండియా ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి సన్మానించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి సుధీర్ మునగంటివార్, నీటి పారుదల శాఖా మంత్రి గిరీష్ మహాజన్, రాష్ట్ర అటవీ శాఖ సహాయమంత్రి అంబరీష్‌రావు ఆత్రం, అటవీ అభివృద్ధి మండలి అధ్యక్షులు చందన్‌సింగ్ చందేల్, స్థానిక లోక్‌సభ సభ్యులు అశోక్‌నేతే, శాసనసభ్యులు మితేష్ బాంగడియా, నానాభావుశ్యాంకుడే, జిల్లా పరిషత్ అధ్యక్షులు దేవరావు బోంగ్డే, జిల్లాధికారి అశితోష్ సలీల్, ఎస్పీ నియతి ఠాకూర్, జిల్లా పరిషత్ సీఈఓ పాపడ్‌కర్ తదితరులు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి సభకు హాజరైన జనవాహిని

మహారాష్ట్రీయం

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: జగన్మోహిని (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమ ఘుమలు 'చెనా బీట్‌రూట్ మసాలా', మీచేతి వంట 'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ', జస్ట్ ఎ మినిట్ 'క్యాబేజ్ శాండ్‌విచ్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జీన్స్-2(రిపీట్), 05-30: ఆడాళ్ళూ మజాకా: (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డీజే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డీజే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా.7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30).
విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చల్ల ఉండలు & స్వీట్ పనియారం, ఉ.11.00, రా.10.45: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పాలక్ రాజ్మా కర్రీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్) - గోవన్ కోకోనట్ కేక్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – పొలకాయలు, మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఆచారి రోస్టెడ్ చికెన్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – ఆహతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - శెనగల బిళ్ళల కర్రీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – తెరియాకి చికెన్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ పకోడి, సా.5.15: స్నాక్స్ – టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: కడుపులో సునామీ... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: కడుపులో సునామీ... 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

అన్నదాతలో...
రేపు ఉదయం 6.30 గం.లకు.
1. పత్తిలో పైపాటు ఎరువుల యాజమాన్యం
2. మొక్కజొన్నలో చీడపీడల నివారణ
3. పశువుల రవాణాలో జాగ్రత్తలు
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



జైకిసాన్‌లో...
తెలంగాణ
నేటి సాయంత్రం 6.30 గంటలకు.
1. ఊరటనిస్తున్న పసుపు విపణి
పెంపు ఎవరికోసమంటున్న రైతులు
2. తాజా వర్షాలతో మెట్ట పైర్లకు జీవం
ఊపిరిపీల్చుకున్న ఖమ్మం కర్షకులు
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

జొన్న సాగులో మెలకువలు



జొన్నను ఖరీఫ్ పంటగా ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో విత్తుకోవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారిణి హారిక తెలిపారు. నల్లరేగడి, తేలికైన ఎర్ర నేలలు అనుకూలంగా ఉంటాయన్నారు.

రకాలు: సి.ఎస్.హెచ్-5, 6, 9, 13, పి.ఎస్.హెచ్-1, ఎ.ఎస్.హెచ్-1, పి.ఎస్.వి-1, సి.ఎస్.వి-15, నంద్యాల తెల్లజొన్న 3, ఎన్.జె -2169, ఎ.జె-140 తీపిజొన్న రకాలు విత్తవచ్చు. 105 నుంచి 115 రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఎకరాకు 15-20 కింటాళ్ల దిగుబడి వస్తుంది. సి.ఎస్.హెచ్ 5, 6, 9, 13 రకాల్లో కంకి కండె ఆకారంలో ఉండి బూజు తెగులు తట్టుకొంటాయి. అంతర పంటలను వేసుకోవచ్చు. ఎత్తు ఎక్కువగా పెరుగుతుంది. చొప్ప ఎక్కువగా వస్తుంది. కాండం తొలుచు పురుగును కొంత వరకు నివారిస్తుంది. గింజ తెల్లగా ఉంటుంది.

విత్తనం: ఎకరాకు 4 కిలోలు సరిపోతుంది.

విత్తనశుద్ధి : కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తే ఎడం : వరుసల మధ్య 45 సెం.మీ, వరుసలో మొక్కల మధ్య 12-15 సెం.మీ. దూరంలో విత్తాలి.

ఎరువులు: పశువుల ఎరువు ఎకరాకు 4 టన్నులు వేసి ఆఖరి దుక్కిలో కలియదున్నాలి. ఎకరాకు 12 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరాన్ని విత్తేటప్పుడు, పంట మోకాలు ఎత్తు పెరిగినప్పుడు.. 12 కిలోల నత్రజనిని పైపాటుగా వేయాలి.

నీటి యాజమాన్యం : తేలిక నేలల్లో వారానికి ఒకసారి, నల్లరేగడి భూముల్లో 15 రోజులకొకసారి తడి ఇవ్వాలి. పంట పూత, గింజ పాలు పోసుకునే సమయంలో నీరు తప్పకపెట్టాలి.

అంతర పంటలు : జొన్న, కందిలను 2:1 నిష్పత్తిలో వేసుకోవచ్చు.

అంతరకృషి : విత్తిన 30 రోజులకు గుంటక లేదా దంతితో అంతరకృషి చేయడం వల్ల పొలంలో తేమ నిలిచి మొక్కలు బాగా పెరుగుతాయి. విత్తిన రెండు వారాలలోపు ఒత్తు మొక్కలను తీసేయాలి. విత్తిన తదుపరి కలుపు నివారణకు.. ఎకరాకు కిలో పెండిమిథాలిన్ 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 3 రోజుల్లోపు పిచికారి చేయాలి. విత్తిన 15-20 రోజుల వ్యవధిలో 2, 4-డి ఎకరాకు 800 గ్రా., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్

కనకాంబరానికి పురుగుల బెడద



కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందు వల్ల ఆకులు ముడుచుకుని ఊదారంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల గుండా శిలీంధ్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేప పిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనం చేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసంపీల్చడంతో ఆకులు పసుపురంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లని బూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంధ్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంధ్రానికి నులి పురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రా. కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

క్లిక్... క్లిక్


నిర్మల్ బస్టాండు ముందు అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులు


ఎవరి ఇష్టం వారిదే..!!


సామర్థ్యానికి మించి.. ప్రమాదపుటంచున..!!


లారీ ముందు.. నిబంధనలు ఉల్లంఘించి


రాంగ్‌రూట్లో దర్జాగా..!!


ఢీ కొట్టి ఒరిగారిలా..!!

అడ్డదిడ్డంగా.. ఇష్టారాజ్యంగా..!!

నిర్మల్ జిల్లాకేంద్రంలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ఎవరికి తోచినట్లు వారు సందు దొరికొతే దూసుకెళ్తున్నారు. సిగ్నల్స్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా రాంగ్ రూట్లో వెళ్తున్నారు. వాహన దారులకు ఇటీవల పలు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. పట్టించుకొని అదుపుచేయాల్సిన ట్రాఫిక్ పోలీసులు చూద్దామన్నా కన్పించడం లేదు. ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది..!!

-నిర్మల్


వచ్చే వాహనాలకు.. ఎదురెళ్తూ..

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అలేఖ్య ప్రతిభ



మంచిర్యాల క్రీడావిభాగం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో ఈనెల 12, 13 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్-18 బాలికల డిస్కస్‌త్రో విభాగంలో మంచిర్యాల పట్టణంకు చెందిన కొండ్రపు అలేఖ్య వెండి పతకం సాధించారు. . గతంలో రాష్ట్రస్థాయి పలు పతకాలు సాధించిన అలేఖ్య రెండుమార్లు జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్రస్థాయిలో పతకం సాధించిన అలేఖ్యను జిల్లా క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, అథ్లెటిక్స్ సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు అభినందించారు.

పాల ఉత్పత్తిని పెంచుదాం: మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఇతర ప్రాంతాల నుంచి పాల కొనుగోలుకు స్వస్తి పలికి, జిల్లా కేంద్రంలోనే పాల ఉత్పత్తిని పెంచుదామని మంత్రి జోగురామన్న అన్నారు. బుధవారం ఆయన జిల్లా కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో దూడల పెంపక కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే తొలిసారిగా ఈ వాతావరణంలో జెర్సీ దూడలను పెంచుతున్నామని పేర్కొన్నారు. ఇంటింటా ఆవు ఉండాలని, ఆవు పాలతో అనేక రుగ్మతలు నయమవుతున్నాయని, వైద్యులు సైతం సూచిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 2లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుందని, భవిష్యత్తులో అదనంగా 3 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అయ్యేలా ప్రణాళిక రూపొందించామన్నారు. అందుకు పాడిపరిశ్రమాభివృద్ధి పెంపు కోసం సొసైటీలు ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనే ఆదిలాబాద్ పాల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. 25 దూడలను రెండేళ్లపాటు పోషించి రూ. 10,27,000 అంచనా వ్యయంతో పాడిరైతులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ నగేశ్, పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ ఛైర్మన్ లోక భూమారెడ్డి, పుర అధ్యక్షురాలు రంగినేని మనీష, డీసీసీబీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు అశోక్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల మహిళా కన్వీనరు కస్తాల ప్రేమల, వార్డు కౌన్సిలరు దోని జ్యోతి, తెరాస నాయకులు సాజిదోద్దిన్, గోవర్ధన్ రెడ్డి, గంగారెడ్డి, ఆశమ్మ, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఆరే రాజన్న, మావల సర్పంచి రఘుపతి, డీఆర్‌డీఓ రాజేశ్వర్ రాఠోడ్, విజయ డెయిరీ సంస్థ ప్రతినిధి మధుసూధనచారి తదితరులు పాల్గొన్నారు.


దూడల పెంపక కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జోగు రామన్న, తదితరులు


దూడను పూజిస్తున్న మంత్రి రామన్న

FEW MANAGEMENT QUOTA SEATS
are available in English Medium
D.EL.Ed College
Centrally Located in Warangal Urban City
Cont: 9490852251, 9550728431

ఫ్రీ డెమో: శనివారం (19/8) @ 10 AM
వేదిక: ఉషారాజన్ ఫంక్షన్ హాల్, బస్టాండ్ దగ్గర
DEMO అటెండ్ అయిన వారికి 50% కన్సెషన్
DSC-SGT
వికాస్ @ మంచిర్యాల
81795 45087 | 96403 55601


ప్రశంసాపత్రం అందుకుంటున్న మంచిర్యాల నాగభూషణ్

ఉత్తమ సేవకు పురస్కారం

నిర్మల్, న్యూస్‌టుడే: తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మంచిర్యాల నాగభూషణ్ ఉత్తమ సేవకుని పురస్కారం అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం తిరుపతిలో నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో తితిదే అకౌంటెంట్ ఆఫీసర్ బాలాజీ, తితిదే, ధర్మప్రచార పరిషత్ పరీక్షల నిర్వహణ ఛైర్మన్ నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. ఉమ్మడి జిల్లాలో మనగుడి, శుభప్రదం, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో భక్తిభావాలను పెంపొందిస్తున్నారు. సేవా పురస్కారం అందుకున్న ఈయనను జిల్లా అధ్యక్షుడు రాజారాం, సహ కార్యదర్శి పూండ్రు సుధాకర్‌రెడ్డి, భజరంగల్‌దళ్ జిల్లా అధ్యక్షుడు ఎడపెల్లి నరేందర్, సభ్యులు ముప్పెడి రవి, గొల్లపల్లి సత్యనారాయణ, గంగిశెట్టి ప్రవీణ్, అశోక్ తదితరులు అభినందించారు.

చిన్నారి సహర్షిణి వైద్యానికి ఆర్థికసాయం


చిన్నారికి ఆర్థిక సహాయం చేస్తున్న మేముసైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులు

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న చిన్నారి సహర్షిణిపై 'పాపం పసిపాప' అనే కథనం గత నెల 20న 'ఈనాడు-ఈటీవీ'లో ప్రచురితమైంది. దీనికి స్పందించిన మందమర్రికి చెందిన 'మేముసైతం' స్వచ్ఛంద సంస్థ సభ్యులు చేయూత నందించేందుకు ముందుకు వచ్చారు. నెల రోజులు పాటు సామాజిక మాధ్యమాలు, సన్నిహితుల ద్వారా రూ. 48 వేలను సేకరించారు. స్థానిక విద్యానగర్‌లోని ఉంటున్న చిన్నారి ఇంటికి వెళ్లి వైద్య ఖర్చులకు రూ. 48 వేలను రెండు విడుతలుగా అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బుబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నారి వైద్యం కోసం స్వచ్ఛంద సంస్థ సభ్యులు, వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు చేసిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ఇచ్చిన స్ఫూర్తితో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు పత్తిపాక శ్రీనివాస్, బిరుదు సత్యం, అక్కెపల్లి జనార్దన్, సోమయ్య, జైన శ్రీధర్, బోరిగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వందనం

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప.



స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
GST 5% Applicable
80085 13430
99590 97634
99496 14363, 80084 99968
లో ప్రకటనల కొరకు: Cell: 99497 34267